

దేశం కోసం చనిపోయిన వారు

ఎల్లకాలం బతికే ఉంటారు

- భగత్ సింగ్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews @gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 96 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (29-05-2022) | పేజీలు : 13


## "దావోస్"లో జగన్ రెడ్డివన్నీ నిజాలేనా..?

- అంబులెన్సులు ఉండవు... సెక్యూరిటీ గార్డు, స్వీపర్లు కుట్లు వేసి కట్లు కడతారని చెప్పాల్సింది
- కోవిడ్ కాలంలో కేంద్రం ఇచ్చిన నిధులు ఎటుపోయాయి?
- వైసీపీ ఆర్థిక అరాచకం వల్లే విదేశీ పెట్టుబడులు రావడం లేదు
- జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగం వెలిగిపోతోందంటూ... కరోనా సమయంలో 44సార్లు ఇంటింటి సర్వేలు చేసి పనులు చేశామంటూ దావోస్ వేదికగా సీఎం జగన్ రెడ్డి చెప్పిన విషయాలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. విదేశీయులకు ఏం చెప్పినా నిజాలు

వివరాలు 3 లో ...

## ఉరవకొండ నియోజకవర్గంలో మండల కమిటీల నియామకం



వివరాలు 4 లో ...

# అంబేద్కర్ పేరును ముందే ఎందుకు పెట్టలేదు..?

- జాప్యం వెనుక ప్రభుత్వ కుట్రపూరిత ఆలోచన ఉంది
- వైసీపీది కులాల కుంపటి రాజేసి చలి కాచుకునే ప్రయత్నం
- మంత్రులకు గొడవలు పెంచాలనే తాపత్రయం ఉన్నట్లుంది
- కోనసీమ ప్రజల నుంచి రెఫరెండం తీసుకోండి
- కడప జిల్లాకు కూడా అంబేద్కర్ పేరు పెట్టే ఆలోచన చేయవచ్చు
- ఎస్సీలపై వేధింపులు, దాడులు ఎక్కువ జరుగుతున్నవి ఏపీలోనే... పార్లమెంటులో కేంద్ర మంత్రి చెప్పారు
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మంచి రూ.10 వేల కోట్లు మళ్లించారు
- ఎస్సీ యువత అభ్యున్నతికి సంబంధించిన పథకాలను ఎందుకు అమలు చేయడం లేదు?
- యువత భావోద్వేగాలకు లోను కావద్దు... ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వాన్ని ప్రశ్నించండి
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలో భాగంగానే అమలాపురంలో అల్లర్లు చెలరేగాయని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ఎస్సీల్లో పెరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతోనే కోనసీమలో గొడవలు రేపారన్నారు. కుల ఘర్షణలు రావణకాష్టం లాంటివని, ఒక్కసారి అంటుకుంటే దేశమంతా కాలిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. వైసీపీ మంత్రివర్గం నోటికి వచ్చినట్లు మాట్లాడి గొడవలు పెంచే ప్రయత్నం చేయడం తప్ప, తగ్గించే ప్రయత్నాలు చేయడం లేదన్నారు. కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు వెలువడిన గెజిట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టకుండా, ఇప్పుడు హడావుడిగా కోనసీమ జిల్లాకు ఆ పేరు పెట్టడం వైసీపీ రాజకీయ కుట్రలో భాగమేనన్న అనుమానం వ్యక్తమవుతోందన్నారు. కోడి కత్తి ఘటన, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య... ఇలాంటివాటన్నిటినీ రాజకీయంగా వాడుకోగలిగారు... అదే తరహాలో కోన సీమలో అలజడి కూడా ప్రేరేపించారన్నారు. బుధవారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పాలన సౌలభ్యం కోసమని వైసీపీ ప్రభుత్వం ఏప్రిల్ 4న కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. కొత్త జిల్లాల్లో కొన్నింటికి శ్రీ సత్యసాయి, అన్నమయ్య, అల్లూరి సీతారామ రాజు వంటి వారి పేర్లతో నామకరణం చేసింది. అదే రోజు అన్ని జిల్లాలతోపాటు కోనసీమ జిల్లాకు కూడా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు పెట్టేస్తే ఈ రోజు ఇలాంటి పరిస్థితి వచ్చేదే కాదు. కావాలని జాప్యం చేయడంలో వైసీపీ ఉద్దేశం ఏంటి? నోటిఫికేషన్ జారీ చేసి అభ్యంతరాలు ఉంటే 30 రోజుల్లోగా వినతులు ఇవ్వాలని కోరడం వెనక ఆంతర్యం ఏమిటి? గొడవలుపడాలనే వీళ్లు కోరుకుంటున్నారు. పేరు మార్పులపై కొన్ని జిల్లాల్లో ఇలానే అభ్యంతరాలు వస్తే వాళ్లకు సమయం ఇవ్వకుండా ఇక్కడ మాత్రమే 30 రోజులుపాటు సమయం ఇచ్చారంటే దీని వెనకనున్న దురుద్దేశం ఏమిటో స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఏర్పాటు చేసిన కమిషన్లు ప్రతి జిల్లాకు వెళ్లి వాళ్ల వాళ్ల అభ్యంతరాలు, తెలుసుకునేవి. ఇప్పుడు మాత్రం సమూహంగా కాకుండా వ్యక్తులుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వినతులు ఇవ్వాలని అడగడం

వివరాలు 4 లో ...

## జనసైనికులకు "లీగల్ సెల్" రక్షణ గోడ వంటిది

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ లీగల్ సెల్ విజయనగరం విభాగం సమావేశం శనివారం ఉదయం స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్దనున్న జి.ఎస్.ఆర్ హొటల్లో జనసేన పార్టీ విజయనగరం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డోల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిలుగా ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర లీగల్ సెల్ వైస్ ఛైర్మన్, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం

వివరాలు 3 లో ...

## ఉచితాలు దండగయ్యా.. కష్టం చేసుకునే వారికే డబ్బులు అందాలి

కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట ఎనిమిదో రోజున మైపాడు రోడ్డు ప్రాంతంలోని రామిరెడ్డి కట్టెల దొడ్డి రోడ్డు, పుట్ట సెంటర్లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డితో ఈ ప్రాంతంలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు తమ సమస్యలు, బాధలు చెప్పుకున్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని గాలికొదిలేసి కేవలం పథకాల పేరు చెప్పి ఉచితంగా డబ్బులు పంచుతోందని, దీని కారణంగా అనేకమంది సోమరిపోతులుగా మారుతున్నారని, కష్టపడి పని

వివరాలు 3 లో ...

## బీసీ శెట్టిబలిజ కులస్తులపై అనుచిత వాఖ్యలు సరికాదు

**ముమ్మిడివరం, (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర జనసేన పార్టీ పిఏసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పత్రికా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జూపూడి ప్రభాకరావు ఉన్నతమైన స్థానంలో ఉండి కులాల మధ్య చిచ్చు పెట్టాలా బీసీ శెట్టిబలజలను కించపరుస్తూ మాట్లాడం చాలా బాధాకరమన్నారు. రాజకీయ లబ్ది కోసం ఇటువంటి వఖ్యలు మానుకోవాలి. డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ దేశప్రజల ఆరాధ్య దైవం. మీరు శెట్టిబలిజ కులస్తులపై చేసిన వ్యక్యలను ఉపశమహరించుకోవాలి. శెట్టిబలిజలకు బెషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కోనసీమలో కుల మతాలకు



అతీతంగా అందరు అన్నదమ్ములా ఒకే కుటుబంగా కలసి ఉంటారు. మీరు ఎక్కడో ఉండి

వివరాలు 3 లో ...

## వైసీపీ అధికారంలోకి రాకపోతే రోజా పరిస్థితి ఏంటో..?

**తిరుపతి (జనస్వరం) :** మంత్రి రోజా పవన్ కళ్యాణ్ పైన చేసిన విమర్శలకు ఘాటుగా ప్రెస్ ముఖంగా స్పందించిన తిరుపతి జనసేనపార్టీ వీర మహిళలు. వారు మాట్లాడుతూ తనని గెలిపించిన నగిరిలో రోజా చేసిన అభివృద్ధి ఏంటో అందరికి తెలియజేయాలి. నగిరి ప్రజలను రోజాను మోసం చేస్తున్నారు. ఆమెను గడప కూడా తొక్కనీయడం లేదన్నారు. రోజా నువ్వు నోరు అదుపులో పెట్టుకో.. పవన్ కళ్యాణ్ నాయకుడే కాదని రోజా అన్న మాటలు హాస్యాస్పదంగా ఉంది.. ప్రజలకు ఏ కష్టం వచ్చినా జనసేనపార్టీ ముందు ఉంటుంది.. ప్రజల పక్షాన పోరాడే పార్టి ఏదైనా ఉంది అంటే అది కేవలం జనసేనపార్టీనే




అని గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రంలో గంటకు ఓ అత్యాచారం జరుగుతుంటే

వివరాలు 3 లో ...

ఎడిటోరియల్

# నిలకడ లేని నాయకుడు జగన్ రెడ్డి...




ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరూ నాయకుడు అవ్వలేరు. ప్రజలు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన జగన్ రెడ్డి మూడేళ్ల ప్రస్థానం గురించి క్లుప్తంగా చర్చించుకుందాం. శాసనం ద్వారా నిర్మితమై, భారత రాజ్యాంగం పట్ల నిజమైన విధేయత, విశ్వాసం చూపుతానని, రాగ ద్వేషాలు గానీ, పక్షపాతం గానీ లేకుండా శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నా భాధ్యతలను నిర్వహిస్తానని ప్రమాణం చేసిన జగన్ రెడ్డి దాన్ని ఎంతవరకు నిలబెట్టుకున్నారో ఓసారి మాట్లాడుకుందాం.

ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ ఎంతో బాధ్యతగా ఉండాల్సిన వ్యక్తి నేడు ఆ అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. వేల కోట్లు వ్యాపారాలు చేస్తూ లెక్కలేనంత గడించిన ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వగానే, ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కట్టిన ఇంటికి బాత్రూం కోసమని, కిటికీల కోసమని 16 కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించటం అత్యంత హీనమైన చర్య. అదే కాక పెరోల్ మీద గూండాలను, అంతర్జాతీయ స్మగ్లర్లను విడుదల చేయటం దేనికి సంకేతం? సమగ్ర పాలనలో జగన్ రెడ్డి గారు పూర్తిగా విఫలం అయ్యారు. ఆయన నిలకడలేని నిర్ణయాలు,, మాట మార్చిన వైనాలు కోకొల్లలు. తీసుకున్న నిర్ణయాల్లో దాదాపు 80 సార్లు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, చీవాట్లు పెట్టింది. అత్యున్నత స్థాయి అధికారులు, ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు కోర్టులకు వెళ్ళడం, జైలు శిక్షలు అనుభవించటం చాలా సాధారణం అయిపోయింది. పాలనపరమైన పరిజ్ఞానం లేకపోవడం, మొండి వైఖరి, కక్ష సాధింపు రాజకీయాలకు తెరతీసి చెడ్డపేరు తెచ్చుకున్నారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తీసుకునే నిర్ణయాలు, చేసే విధానాలు, పాలసీలు అన్నీ ప్రజల మీద ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రభావం చూపుతాయి. అప్పటి దాకా ఉచితంగా దొరికిన ఇసుకను, రీచ్ ల పేరుతో వ్యాపారం చెయ్యడం, సామాన్యుడికి అందనివ్వకుండా, దళారీ వ్యవస్థ కు అప్పగించడం, ఒక స్పష్టమైన నిర్దిష్టమైన విధానాలు తీసుకునిరాకుండా కాలయాపన చేసి 75 లక్షల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారు.

మాట తప్పం మడమ తిప్పము అని జనాన్ని నమ్మించి ఓటు బ్యాంక్ సంపాదించిన జగన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాను అన్న మాట ఇచ్చి, ముఖ్యమంత్రి అయ్యాక మాత్రం దశలు వారీగా చేస్తానని మాట తప్పారు.. మద్యం ధర రెండింతలు చేసి, కడపలో మద్యం తయారీ చేసే కంపెనీల ద్వారా మద్యాన్ని కొంటూ, నేడు ప్రభుత్వమే మద్యాన్ని అమ్మేలా మార్చేశారు. గెలిచిన మూడేళ్లలో మద్యం మీద వచ్చిన ఆదాయం పెరిగిందే కానీ తగ్గలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో మద్యం నుండి వచ్చే అంచనా ఆదాయం 16 వేల కోట్లకు పైచిలుకు. గత ఏడాదితో పోలిస్తే ఇది 1500 కోట్లు ఎక్కువ. మరి ఎక్కడ మద్యపాన నిషేధం? ఇక్కడితో ఇది ఆగలేదు వచ్చే ఐదేళ్లలో మద్యం నుండి వచ్చే రాబడిని చూపించి అప్పులు చేయడం అత్యంత హీనమైన చర్య. ఇదేనా విశ్వసనీయత అంటే?

ప్రతిపక్షం లో ఉన్నప్పుడు అమరావతి అయితే అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుంది. అమరావతిని రాజధాని చెయ్యడం మంచిదే అని గుడి లాంటి అసెంబ్లీలో చెప్పిన జగన్ రెడ్డి, ఎన్నికలో గెలిచి ముఖ్యమంత్రి అవ్వగానే తూచ్ అనేశారు. ఒక్కటి కట్టడానికే మనకు నిధులు లేవంటే మూడు రాజధానులు అంటూ మాట మార్చేశారు. పోనీ అదైనా జరిగిందా అంటే అదీ లేదు. ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని వ్యక్తి. ఇలా పూటకో మాట మీద ఉంటే ప్రభుత్వం మీద నమ్మకం, భరోసా ఎలా ఉంటుంది? పెట్టుబడులు పెట్టాలి అంటే స్పష్టమైన, నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకునే వారే ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారంలోకి వచ్చాక ఇంకోలా మారితే పెట్టుబడులు కూడా రావు. గెలిచిన అధికార పార్టీ ఎంపీ ఒకరు నేరుగా కియా కంపెనీకి వెళ్లి గొడవ చేయడం లాంటివి చేస్తే వేరే కంపెనీలు, పెట్టుబడులు ఎలా వస్తాయి? 16 మెడికల్ కాలేజీ లు, కడపలో ఉక్కు కర్మాగారం ఇలాంటి వాటికి వేసిన శంకుస్థాపనలు శిథిల స్థాయికి చేరుకుంటున్నాయి కానీ ఇంతవరకు కనీసం ఒక్క ఇటుక వేసింది లేదు.

మన ఇల్లైనా, రాష్ట్రమైన, దేశమైనా, ప్రపంచమైనా నడిచేది ఆర్థిక వనరుల మీదే. అలాంటి ఆర్థిక వనరులు అభివృద్ధి చెయ్యాలిగాని, అప్పులు చేసి పప్పు కూడు తినకూడదు. కరోనాలాంటి మహమ్మారి వచ్చాక ఆర్థిక పురోగతి చాలా తగ్గింది. అలాంటప్పుడు ఆర్థికాభివృద్ధికి కంకణం కట్టుకోవాలి. ఎందుకంటే జేబులో రూపాయి ఉంటేనే ధైర్యంగా ఉంటుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు వారికి స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పే చర్యలు తీసుకోవాలి. తగిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తే పెట్టుబడులు పెడతారు. ఉద్యోగాలు వస్తాయి. ఇవన్నీ వదిలేసి ఎంతసేపు అప్పులు దొరికితే తీసుకొచ్చి నాలుక మడతపడే అన్ని పథకాల పేర్లతో డబ్బులు పంచడం చాలా విచారకరం. ఎంతసేపు ప్రచార ఆర్భాటాలు తప్ప, చేసిన అభివృద్ధి ఏముంది రాష్ట్రంలో? పేపర్ ప్రకటనల కోసం పెట్టిన దాంట్లో పాతిక శాతం కూడా ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదల కోసం ఖర్చు చేయలేదు. రంగుల పేరుతో 3000 కోట్లు ఖర్చు చేశారు. ఒక చేత్తో ఇస్తూ ఇంకొక చేత్తో లాక్కుంటున్నారు. అమరావతి రాజధానిగా అవసరం లేదు కానీ అమరావతి రాజధాని పేరుతో పెట్రోల్, డీజిల్ మీద వసూలు చేసే సెస్ (అదనపు పన్ను) మాత్రం కావాలి. రోడ్లు వెయ్యరు, బాగు చెయ్యరు కానీ వాటి పేరు మీద పెట్రోల్, డీజిల్ లో సెస్ వసూలు చేస్తున్నారు. పక్క రాష్ట్రాలలో పెట్రోల్, డీజిల్ ధరలతో పోలిస్తే మన రాష్ట్రంలో 10 రూపాయలు ఎక్కువ.

పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఆపేశారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్ని మూసేశారు. ఆ విధంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. ఉద్యోగాలు వరవడి ఉంటుంది. ప్రతి ఏడాది జనవరి 1 తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తాము. 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి గారు మూడేళ్లు గడుస్తున్నా ఒక్క క్యాలెండర్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో గానీ, రాష్ట్ర ప్రభుత్వంలో గానీ పీఆర్సీ ఇస్తే జీతాలు పెరుగుతాయి. కానీ మన రాష్ట్రంలో మాత్రం జీతాలు తగ్గుతాయి. అదేంటో ఎవ్వరికీ అర్థం కాదు. అడిగితే ఇప్పటికే ఎక్కువ ఇస్తున్నామని బెదిరింపులు. నేను అధికారంలోకి వచ్చిన వారం లోనే సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి మూడేళ్లు అవుతున్నా దాని ఊసే లేదు. పైగా సీపీఎస్ రద్దు హామీ ఇచ్చేటప్పుడు దాని మీద నాకు అవగాహన లేదని యూ టర్న్ తీసుకోవడం హాస్యాస్పదం. రాష్ట్రంలో సిమెంట్, స్టీల్ రేట్లు పెంచేసి ఇసుక విషయంలో సరైన నిర్ణయం తీసులోకుండా 75 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసి రోడ్డున పడేలా చేశారు. ఉప్పు నుండి పప్పు దాకా, పెట్రోల్, డీజిల్ అన్నీ ధరలు పెంచేశారు. విద్యుత్తు ధరలు పెంచారు. స్లాబ్స్ మార్చారు, ఇంటి పన్ను దగ్గర నుండి టాయిలెట్ పన్నులు కూడా వేయడం మొదలు పెట్టి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు.

పక్క రాష్ట్రాల తో పోలిస్తే మన రాష్ట్రం లో అన్నీ ధరలు ఎక్కువ. శాంతి భద్రతల విషయంలో రాష్ట్రం అట్టడుగున ఉంది. దానికి జాతీయ సంస్థలు ఇచ్చే గణాంకాలే నిదర్శనం. హత్యలు, మానభంగాలు సర్వసాధారణం అయిపోయాయి. మానభంగం జరిగితే చట్టబద్ధంగా బాధితులకు వచ్చే పరిహారాన్ని ఇచ్చేసి, మేము న్యాయం చేసామని చెప్పుకోవడం హాస్యాస్పదం. అవి చట్టపరంగా బాధితులకు రావాల్సినవి. నిందితులకు మాత్రం శిక్ష పడటం లేదు. సుగాలి ప్రీతి లాంటి వారికి న్యాయం ఎక్కడ జరిగింది? పరిశ్రమల నుండి విషవాయువులు వచ్చి చాలామంది చనిపోతే, వారికి డబ్బులిచ్చి అంతా అయిపోయింది అనుకుంటే చాలా తప్పు, న్యాయం చెయ్యడం అంటే బాధితులకు డబ్బులు, ఉద్యోగం ఇవ్వడం కాదు నిందితులకు శిక్ష పడటం. ఆ తప్పు మరలా జరగకుండా చూడడం.

జగన్ రెడ్డి ఆర్థిక విధానాలు చాలా ఘోరంగా ఉన్నాయి. ఈ మాట సాక్షాత్తు కాగ్ (కంట్రోల్ అండ్ ఆడిటింగ్ జనరల్ ఆఫ్ ఇండియా) వాళ్ళు ఇచ్చిన రిపోర్టు. రాష్ట్ర అప్పులు దాదాపు 8 లక్షల కోట్లు, దొరికితే అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ, దొరక్కపోతే ప్రభుత్వ భవనాలు, పార్కులు తనఖా పెట్టి అప్పులు తీసుకొచ్చి నవరత్నాల పేరుతో ఓటు బ్యాంకింగ్ పథకాలకు ఇవ్వడం ఆర్థిక వ్యవస్థను చంపడమే. బడ్జెట్‌లో పెట్టకుండా ఖర్చు చేయడం, కార్పొరేషన్ పేర్లతో అప్పులు చేయడం, కేంద్రం నుండి వచ్చే గ్రాంట్‌లు మళ్ళించడం. అయితే తన పేరు లేకుంటే తండ్రి పేర్లు పెట్టుకుని పంచడం. ఇదేనా ఒక నాయకుడిగా చేయాల్సింది? స్వయంగా ఒక వ్యాపార వేత్త అయిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని మాత్రం ఎందుకు పాతాళంలోకి నెడుతున్నారు? 2004లో అప్పుల్లో ఉన్న జగన్ రెడ్డి గారు 2009 చివరికి వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసినట్లు రాష్ట్రాన్ని మాత్రం ఎందుకు అప్పుల్లో ముంచుతున్నారు అన్నది ఆయనే చెప్పాలి.

రోడ్డు పక్కన టీ అమ్ముకునే వాళ్ళు కూడా డిజిటల్ పేమెంట్ లు వాడుతుంటే కొన్ని వేల కోట్లు వ్యాపారం అయిన మద్యం దుకాణాల్లో ఎందుకు డిజిటల్ పేమెంట్ లు పెట్టలేదు? పైగా ప్రభుత్వమే ఆ మద్యాన్ని అమ్ముతున్నది కూడా. పారదర్శకత ఎక్కడ? చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా కోకొల్లలు. నిజమైన నాయకుడికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే అభిమతంగా ఉంటుంది. అధికారం కోసం ఓట్ల కోసం ఓటర్లను ఆకట్టుకునే పథకాలు పెట్టి ఒకచేత్తో నేరుగా ఇచ్చి, ఇంకో చేత్తో వారికే తెలియకుండా లాక్కోవడం రాజకీయ నాయకుడి లక్షణం. ఈ లక్షణాలు జగన్ రెడ్డి పుణికి పుచ్చుకున్నారు. ఏ రాష్ట్రానికైనా, దేశానికైనా మౌలిక సదుపాయాలు చాలా అవసరం. రైల్వే వారు కొత్త రైల్వే లైన్ వేస్తాము, రాష్ట్రం నుండి మీ వాట మీరు ఇవ్వండి అని అడిగితే ఇవ్వలేను దుస్థితిలో ఉంది ఆంధ్రప్రదేశ్. విశ్వవిద్యాలయ నిర్వహణ, జీతాల కోసం డిపాజిట్ చేసిన డబ్బును కూడా రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించడం ఎక్కడ చూడనిది. అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టాలంటే నిజాయితీగా, నిబద్ధత ఉన్న నాయకులు అవసరం. కేవలం అధికారం కోసమే ప్రాకులాడే వారిని ఎన్నుకుంటే పాలన ఇలానే ఉంటుంది. ఆర్థికాభివృద్ధి లేని సంక్షేమం ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ లాంటి, నిబద్ధత, నిజాయితీ ఉన్న వారు రాష్ట్రానికి అత్యంత అవసరం.

ఇసుక పాలసీ వలన 75 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడితే డొక్కా సీతమ్మ పేరుతో అన్నం పెట్టాడు. కరోనా విలయతాండవం చేస్తున్న తరుణంలో 800ం ఆక్సిజన్ సిలిండర్లు ఆయన పేరు మీద విరాళం ఇచ్చారు. ఇప్పుడు కూడా 3000 వేల మంది కౌలు రైతులు ఆత్మ హత్య చేసుకుని చనిపోతే వారికి 30 కోట్లు పైగా సినిమా ల ద్వారా సంపాదించిన డబ్బుతో సాయం చెయ్యడం అనేది గొప్ప విషయం. ఓ ప్రభుత్వం చేయని పని ఓ వ్యక్తి చేస్తున్నాడు, అలాంటి వ్యక్తికి అధికారం ఇస్తే ఇంకెంత చేస్తారో అనే విషయం ఆలోచించాలి. తనతోపాటు నడిచే క్రియాశీలక కార్యకర్తలకు సొంతంగా 5 లక్షలు భీమా చేస్తున్నాడు. కార్యకర్తల విషయంలోనే ఇంత భరోసా ఇస్తూ ఆలోచించే వ్యక్తి రాష్ట్ర ప్రజల గురించి ఎంత ఆలోచిస్తాడు. ఎంత చేయగలడో ఆలోచించుకోవాలి.

#Written By
ట్విట్టర్ ఐడి : @BhagathChegu

# "దావోస్"లో జగన్ రెడ్డివన్నీ నిజాలేనా..?

**(మొదటిపేజీ తరువాయి)**

తెలియవనే ధీమాతో సీఎం జగన్ మాట్లాడారని ఎద్దేవా చేశారు. కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ కూడా అందించలేకపోయారు... ప్రాణవాయువు అందకే తిరుపతి రుయా ఆసుపత్రిలో 30మంది చనిపోయారనేది వాస్తవమని తెలిపారు. ఫస్ట్ వేవ్ కరోనా సమయంలో ఆసుపత్రులకు కనీసం మాస్కులు, గ్లవులు కూడా ఇవ్వలేకపోయారని గుర్తు చేశారు. ఆ విషయం గురించి ప్రశ్నించినందుకే డా.సుధాకర్‌ని వేధించి, కేసులుపెట్టి, నడరోడ్డుపై ఎలా బాధపెట్టారో ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. అంబులెన్సులు ఉండవు, ఆసుపత్రిలో చనిపోతే కనీసం మృతదేహాన్ని తరలించే వాహనం ఇవ్వరు.. ఇక వైసీపీ ప్రభుత్వం చేస్తున్న వైద్య ఆరోగ్య సేవలు ఏమిటి? రుయా ఆసుపత్రిలో పసిబిడ్డ మృతదేహాన్ని ఓ పేద తండ్రి బైక్ మీద తీసుకువెళ్లిన ఘటనను, ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు కుట్లు వేసి, కట్లు కట్టిన సంగతినీ కూడా దావోస్ వేదికగా చెప్పాల్సిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు నిధులు కరోనాను ఎదుర్కొనేందుకే ప్రత్యేకంగా ఇచ్చిందని తెలిపారు. వాటిని ఏం చేశారు? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఎంతోమంది స్పందించి విరాళాలు ఇచ్చారని, అవి ఏమైపోయాయని తెలియజేయాలన్నారు. 2020, 2021ల్లో ఆసుపత్రులకు భోజనం సరఫరా చేసినవారికి బిల్లులు కూడా ఇవ్వలేదనేది వాస్తవం కాదా అని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు మందు, ఉపకరణాలు సరఫరాకు ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా ఎందుకు రావడం లేదో కూడా జగన్ రెడ్డి దావోస్ వేదికగా వివరిస్తే బాగుండేదని తెలిపారు. కరోనా మృతుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఆర్థిక సాయం రూ.11వందల కోట్లను మళ్లించిన విషయం ప్రజలకు తెలుసొన్నారు.

**- విదేశీ పెట్టుబడులు ఎందుకు రావడం లేదో చెప్పాలి**

రాష్ట్రం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) ఆకర్షించడంలో విఫలమైన విషయం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక స్పష్టంగా చెబుతోందని తెలిపారు. 2021-22లో దేశానికి వచ్చిన ఎఫ్.డి.ఐ.ల్లో కేవలం 0.38 శాతం మాత్రమే ఏపీ సాధించగలిగిందన్నారు. ఇక్కడ ఉన్న ఆర్థిక అరాచకం, పీపీఏల రద్దు, అధికార పార్టీ నేతలు పారిశ్రామికవేత్తలను ఇబ్బందిపెట్టడం, ప్రభుత్వ విధానాల మూలంగానే ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. విశాఖ నుంచి వెళ్ళిపోయిన లులూ సంస్థ ఇప్పుడు తెలంగాణలో పెట్టుబడులు పెడుతోందన్నారు. అనేక విదేశీ సంస్థలు ఏపీకి ఇరుగుపొరుగున ఉన్న రాష్ట్రాల వైపు మొగ్గు చూపుతున్న మాట వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనను, అభివృద్ధిని విస్మరించి ఆర్థిక అరాచకానికి పాల్పడితే పెట్టుబడులు ఏ విధంగా వస్తాయి? అని ప్రశ్నించారు. వీటన్నింటిని విస్మరించి దావోస్‌లో ఎన్ని అవాస్తవాలు చెప్పినా ప్రయోజనం ఉండదని ఆయన తెలియజేశారు.

# జనసైనికులకు "లీగల్ సెల్" రక్షణ గోడ వంటిది

**(మొదటిపేజీ తరువాయి)**

చేస్తున్న దుర్మార్గాలను ఎండగట్టే ఏ వ్యక్తినైన అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వ అరాచకాల నుంచి జనసేన పార్టీ కార్యకర్తలను, నాయకులను కాపాడేందుకే జనసేన లీగల్ సెల్ విభాగాన్ని అధినేత పవన్ కళ్యాణ్ రూపొందించారని, జనసైనికులకు లీగల్ సెల్ అనేది ఓ రక్షణ గోడ వంటిది శివశంకర్ తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను జనసేన పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే వుంటుందని, వారి పట్ల పోలీసులతో దాడులు చేయించే అధికార పక్షం నుంచి కాపాడేందుకు ఈ లీగల్ సెల్ విభాగం పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే విజయనగరంలో సమావేశం ఏర్పాటు చేసి జనసేన లీగల్ సెల్ విభాగ ప్రత్యేకతలు, వారు చేసే పనుల గురించి జనసేన కార్యకర్తలకు, వీర మహిళలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి. కేశవరావు, శ్రీకాకుళం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఫాల్గుణ రావు, రేగు మహేష్, జి.మన్మ, జి. విద్యాసాగర్, టి. సీతాపతి, విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు రేవతి, జి.ఎన్.కళావతి, డి. తవిటి నాయుడు, సతీష్ బాబు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహన రావు, మర్రాపు సురేష్, జమ్ము ఆదినారాయణ, వబ్బిన సన్యాసి నాయుడు, సుంకరి అప్పారావు,రేగిడి లక్ష్మణ్ రావు, బూర్లి విజయ్ శంకర్, గొర్రపల్లి రవి, వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు, మిడతాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితాలు దండగయ్యా.. కష్టం చేసుకునే వారికే డబ్బులు అందాలి

**(మొదటిపేజీ తరువాయి)**

చేసేవారు తగ్గిపోతున్నారని, దీంతో ప్రొడక్టివిటీ దెబ్బతింటోందని కేతంరెడ్డికి పలువురు మహిళలు వివరించారు. పథకాల పేరుతో డబ్బులు పంచిదేనని, కాకపోతే ఆ డబ్బులు సరైన లబ్ధిదారులకు చేరాలని, అలా కాకుండా వేలాది కోట్ల రూపాయలు పక్కదారి పడుతున్నాయని విమర్శించారు. ఉదాహరణకు టైలరింగ్ పేరుతో టైలర్లు కాని వారందరూ డబ్బులు పొందుతున్నా రని, ఆ డబ్బులు వృధా అవడమే కదా అని అన్నారు. ఇలా ఉచితంగా కాకుండా నిజమైన టైలర్ల నుండి ప్రభుత్వ వ్యవస్థలకు, పాఠశాలలకు, కళాశాలలకు యూనిఫారం వంటివి కుట్టించుకుని నిజమైన లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వాలని మహిళలు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా చేనేత కార్మికుల నుండి ప్రభుత్వం నేత వస్త్రాలు కొని లబ్ధి చేకూర్చవచ్చు కానీ ఉచితంగా ఇస్తే డబ్బుకు విలువ ఉండదన్నారు. ఇలా ప్రతి పథకానికి సంబంధించినటువంటి డబ్బులను ప్రొడక్టివిటీ పెంచే దిశగా ఉపయోగించవచ్చని, నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని, ఉచితంగా ధారపోసి ప్రజలను సోమరిపోతులుగా మార్చాల్సిన అవసరం లేదని కేతంరెడ్డి వినోద్ రెడ్డితో పలువురు మహిళలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఇదే తరహా ఉచితాలు కొనసాగితే అతి త్వరలోనే మన రాష్ట్రం శ్రీలంక లాగా మారే అవకాశం ఉందని మహిళలు భయాందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై మహిళల్లో ఇంతటి చైతన్యాన్ని చూసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆశ్చర్యపోయారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదిస్తే రాష్ట్రంలో సుభిక్షమైన పాలన ఉంటుందని వారికి కేతంరెడ్డి వివరించారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ శెట్టిబలిజ కులస్తులపై అనుచిత వాఖ్యలు సరికాదు

**(మొదటిపేజీ తరువాయి)**

ఇటువంటి వ్యాఖలు చేయడం వెనుక అర్థం ఏమిటి? కోనసీమలో ఉన్న శెట్టిబలిజలు మత్తు మందుల బానిసలు, దరిద్రులు కాదు, ఆత్మభిమానం గౌరవంతో అన్నదమ్ముల భావంతో ఉండేవారు. సాక్షాత్తు మంత్రి పినిపే విశ్వరూప్ అయన మాటల్లోనే ఈ విధ్వంసనికి కొంతమంది వైసీపీ కౌన్సలర్లు నాయకులు ఉన్నారన్నారు. ప్రశాంతంగా ఉండే కోనసీమను మీ స్వార్థ రాజకీయాలకు బలిచేయ్యొద్దన్నారు. వైసీపీలో ఉన్న బీసీ శెట్టిబలిజ నాయకులు రాష్ట్ర మంత్రి చెల్లుబో యిన వేణు, రాజ్యసభ సభ్యులు పిల్లి బోస్, కనీసం జూపూడి వాఖ్యలను ఖండించకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. మీరు ముఖ్యమంత్రికి బయపడి కులాన్ని అవమానించి మాట్లాడిన వారి మాటలను ఖండించకపోవడం బాధాకరం. అలాగే జూపూడి ప్రభాకరావు యావత్ కోనసీమ శెట్టిబలిజ కులస్తులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్టీ తరుపున డిమాండు చేస్తున్నామని తెలిపారు.

# వైసీపీ అధికారంలోకి రాకపోతే రోజా పరిస్థితి ఏంటో..?

**(మొదటిపేజీ తరువాయి)**

ఆపలేని వైసీపీ జనసేన పార్టీపై మాట్లాడుతున్నారు. దిశ యాప్ పెట్టినా రాష్ట్రంలో అత్యాచారాలు అదుపులోకి రావడం లేదు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని దద్దమ్మ జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి రాకపోతే రోజా ఎక్కడ ఉండేదో గుర్తు చేసుకోవాలి. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే హక్కు రోజాకు లేదు. పవన్ కళ్యాణ్‌న్ని దత్త పుత్రుడు అని అంటే రోజాకు మర్యాద లేదని హెచ్చరించారు. రోజా జగన్మోహన్ రెడ్డికి దత్త పుత్రిక.. అంబేద్కర్ పై గౌరవం ఉంటే, ఆయన ఆశయాలను వైసీపీ అమలు చేయాలి.. విమర్శ అంటే విధాన పరంగా ఉండాలి కానీ దిగజారుడుగా ఉండకూడదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆకేపాటి సుభాషిని, ఆకుల వనజ, కీర్తన, లత, లక్ష్మి పాల్గొన్నారు.

# అంధకారంలో ఇంద్ర నగర్..?

## సమస్యను పరిష్కరించాలని రాహుల్ సాగర్ డిమాండ్

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు వెల్లగకపోవడంతో ఎమ్మిగనూరు పట్టణంలోని ఇంద్ర నగర్ (కుర్ని కళ్యాణ మంటపం) పక్కన ఉన్న మొదటి లైన్ అంధకారంలో ఉన్నట్లు జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ పేర్కొన్నారు. రాహుల్ సాగర్ మాట్లాడుతూ విద్యుత్ దీపాలు వెల గకపోవడంతో ఇంద్ర నగర్ వాసులు రాత్రి వేళలో తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదేవి ధంగా ద్విచక్ర వాహనంలో వచ్చే ప్రయాణికులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలి పారు. విద్యుత్ అధికారులు ఇంద్ర నగర్ లో ఉన్న విద్యుత్ సమస్యపై స్పందించి వెంటనే పరిష్కారం చాలని అధికారులను కోరారు.



# నారీస్వరం

## రాజకీయ ఉచ్చులో జిల్లాల విభజన

ఎన్నికల హామీ జిల్లాల సంఖ్యను పెంచేందుకు జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు జగన్ రెడ్డి గారు ప్రకటించి, నోటిఫికేషన్ ఇచ్చి, 30 రోజుల గడువులో అభ్యంతరాలు స్వీకరించి తుదిగా ఏప్రిల్ 4 నుండి కొత్త జిల్లాల ప్రారంభానికి గెజిట్ ఇచ్చారు. కొత్త జిల్లాలు ప్రకటించి ఒక నెల పూర్తి అయింది. గతంలోని కొత్త జిల్లాల పునర్విభజన ప్రతిపాదన, దాని కొరకు ఏర్పాటైన కమిటీని ఆచరణలోకి తెస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త జిల్లా ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయలు, ప్రతిపాదనలు సేకరించటానికి కొంత సమయం గడువు ఇచ్చి, గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత సేకరించిన ప్రజాభిప్రాయలు, రాష్ట్ర కమిటీ సిఫార్సులు 13 జిల్లాల కలెక్టర్లకు పంపి నోటిఫికేషన్ ఇచ్చేలోగా అభ్యంతరాలు తెలియచేయాలి. వాస్తవానికి కొత్త జిల్లాల ఏర్పాటు నిర్ణయంతో సరిహద్దులు, ఆయా జిల్లాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల స్థానికత, అక్కడి ప్రాంత ప్రజల అభిప్రాయాల విషయంలో తక్కువ సమయంలో సేకరించి ఒక నిర్ణయానికి రావటం కష్టం. పైగా 1974 ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ ఫార్మేషన్ చట్టం ప్రకారమే జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినా, 2020 జనాభా లెక్కల కోసం నోటిఫికేషన్ జారీ అయి ఉన్నందున జనాభా లెక్కలు పూర్తి అయ్యేవరకు గ్రామాలు, పట్టణాల సరిహద్దులు మార్చడం పట్ల నిషేధం ఉంది. గతంలో ఏర్పాటైన జిల్లాల విభజన ప్రక్రియ ఈ కారణం వల్లనే ఆగిపోయింది. ఆ నిషేధం కేంద్రం ఇంకా రద్దు చేయలేదు. కరోనా వల్ల జనాభా గణన కొనసాగలేదు. ఇది కాకుండా 32వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల ప్రజలకు విద్యా సంస్థల్లో, ప్రభుత్వ ఉద్యోగ సమాన అవకాశాలు కల్పించుటకు 6 సూత్రాలతో కూడిన ప్రణాళిక 371డి అధికరణ ద్వారా కల్పించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి శాసనం చేసేందుకు వీలు ఉండదని 371డి (10) తెలియచేస్తుంది.

రాష్ట్ర విభజన జరిగేటప్పుడు విభజన చట్టంలో సెక్షన్ 97, అధికరణ 371డి ని సవరించారు. విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్‌కి 371డి అధికరణ వర్తిస్తుంది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేయటం వల్ల జోన్లు, రెవిన్యూ డివిజన్ లలో మార్పులు వస్తాయి. ఇలా మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదు. జిల్లా స్వరూపాల మార్పు కారణంగా స్థానికత మారిపోతుంది. జోన్లు, రెవిన్యూ డివిజన్లు మారిపోతాయి. అభ్యంతరాల పరిశీలన అధ్యయనం చేయకుండానే కొత్త జిల్లాల ఏర్పాటు చేయటం జరిగిపోయింది. పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు దగ్గర అవ్వటం కోసం పునర్విభజన చేశాం అని ప్రభుత్వము చెప్తున్నా రాజకీయ కారణాలు ఉన్నాయి. ప్రజాభిప్రాయ సేకరణకు, వినతులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అస్తవ్యస్తంగా జరిపారు అని విమర్శలు ఎదుర్కొనే పరిస్థితి. లోక్ సభ నియోజకవర్గాలకు దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ జరిగింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారాయి అందులో కొన్ని జిల్లాలకు జిల్లా ప్రాధాన్యతలను బట్టి అక్కడి ప్రముఖ వ్యక్తుల పేర్లను కొన్ని జిల్లాలకు పెట్టారు. ఇదంతా ఒక ఎత్తు అయితే కొత్త జిల్లాలు ప్రకటించే గెజిట్ లోనే కోనసీమ జిల్లాకు అంబేద్కర్ జిల్లా గా ప్రకటించకుండా ఆలస్యంగా ప్రకటించటం. కారణంగా అభ్యంతరాలు వచ్చాయని చెప్పటం, ఎన్నో జిల్లాలకు అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోకుండా ప్రకటన చేశారు. ఈ ప్రకటన ప్రశాంతంగా ఉన్న కోనసీమలో కులాల పేరిట, రాజకీయ ఎత్తుగడల చాటున నలిగిపోతుంది రాజకీయ కాష్టం రగిలించిన మంటల్లో కాలిపోతుంది. పునర్విభజన జనం మధ్య వర్గ పోరాటాలుగా మార్చింది, రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిన స్వార్థపూరిత కుట్రలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా సాక్ష్యంగా నిలిచిపోయింది. అభివృద్ధి కోసం, పాలన సౌలభ్యం కోసం జరగాల్సిన పునర్విభజన రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే మోయలేనంత ఆర్థిక భారం రాష్ట్రం భరిస్తూనే ఉంది.

పాలన సౌలభ్యం బాగుంటుంది సౌలభ్యానికి సౌకర్యాలు అమర్చే సదుపాయం ఉండాలి. ఆర్థిక వనరులు లేకుండా సౌకర్యాలు కల్పించటం సాధ్యం కాదు. పాలన కోసం తీసుకొనే నిర్ణయాల జీవో లు పారదర్శకంగా జనానికి అందుబాటులో ఉంచలేని ప్రభుత్వం ప్రజల కోసం పునర్విభజన చేశారంటే నమ్మశక్యం కాదు. ప్రజల భావోద్వేగాలు రాజకీయ లబ్ధికి వాడుకోవటమే ప్రధాన లక్ష్యం. జనానికి జిల్లా కేంద్రాల మధ్య దూరం తగ్గించే పనిలో జనం మధ్య దూరాలు పెరిగాయి. రాజకీయమే గెలిచింది జనం ఎప్పటిలాగే దగా పడ్డారు.

**- టీం నారీశ్వరం**

# అంబేద్కర్ పేరును ముందే ఎందుకు పెట్టలేదు..?

(మొదటిపేజీ తరువాయి)

చూస్తుంటే ప్రభుత్వానికి ఏదో దురుద్దేశం ఉందనే అర్ధమవుతోంది.

**దామోదరం సంజీవయ్య గారు పేరు డిమాండ్ చేశాం**

జిల్లాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేస్తూ అకాల మరణం పొందిన వైఎస్ఆర్ పేరును కడప జిల్లాకు పెట్టారు. ఆ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చారు. కొన్ని రోజుల తరువాత పేరులోంచి కడపను తొలగించి ఇప్పుడు వైఎస్ఆర్ జిల్లాగా మార్చారు. కృష్ణా నది తక్కువగా ప్రవహించే చోట కృష్ణా జిల్లా అని, కృష్ణా నది ఎక్కువగా ప్రవహించే చోట ఎన్టీఆర్ జిల్లా అని నామకరణం చేశారు. ఆ సమయంలో ఈ జిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టాలని డిమాండ్లు సైతం వచ్చాయి. అలాగే భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని డిమాండ్ చేసి, దాని సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి పేరును ఒక్క జిల్లాకే పరిమితం చేసి ఆయన స్థాయిని తగ్గించామని బాధపడాలో, ఒక జిల్లాకైనా ఆయన పేరు పెట్టారని సంతోషపడాలో తెలియని పరిస్థితి. అనంతపురం జిల్లాలో కొంత భాగానికి శ్రీ సత్యసాయి జిల్లాగా నామకరణం చేసినప్పుడు కొంతమందికి ఆ పేరు నచ్చలేదు. నా దగ్గరకు వచ్చి దానిపై మాట్లాడాలని కోరారు. అయితే అది ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారమని, స్థానికంగా మీ అభిప్రాయాలు తెలపాలని చెప్పాను. తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశాం. కర్నూలు జిల్లాను కర్నూలుగానే కొనసాగనివ్వమని అక్కడ ప్రజలు, కోరితే నేను ప్రజాభిప్రాయానికి ఎదురెళ్లను. భవిష్యత్తులో మార్చాల్సి వస్తే మాత్రం రెఫరెండం కోరుతాను. మెజార్టీ ప్రజలు ఆమోదిస్తే పేరు మారుస్తాను.

**ముందస్తు ప్రణాళికలో భాగంగానే ఇళ్లకు నిప్పు**

సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క పోస్టు పెడితేనే రకరకాల పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారు. అలాంటిది 30 రోజులు గడువును ప్రభుత్వం ఇచ్చిందంటే ఇక్కడ గొడవలు జరుగుతాయని ముందే తెలుసు. అల్లర్లు జరగాలని కోరుకుంటోంది కాబట్టే... ఘర్షణ వాతావరణం కల్పించి భావోద్వేగాలను రెచ్చగొట్టింది. మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే సతీష్ నివాసాలకు నిరసనకారులు నిప్పు పెట్టడం ఇందులో భాగమే. మంత్రిది సొంత ఇల్లు కాదు అద్దె ఇల్లు. దాడికి ముందే మంత్రి కుటుంబీకులను పోలీసులు అక్కడ నుంచి తరలించారు. ఇవన్నీ చూస్తుంటే ముందస్తు ప్రణాళికలో భాగంగానే దాడులు జరిగాయని తెలుస్తోంది. గతంలో కాకినాడకు చెందిన ఒక ఎమ్మెల్యే నన్ను వ్యక్తిగతంగా దూషించి, నిరసన తెలిపిన జనసేన నాయకులపై దాడులకు పాల్పడితే వారిని కేవలం పరామర్శించడానికి వెళ్తేనే 144 సెక్షన్ విధించి నా పర్యటన పూర్తయ్యే వరకు పోలీసులు చాలా అలర్ట్ గా ఉన్నారు. అలాంటిది నెల రోజులుగా కోనసీమ ప్రాంతంలో భావోద్వేగాలు చెలరేగే అవకాశం ఉన్నపుడు ఇంకెంత అప్రమత్తంగా ఉండాలి? అలా కాకుండా మంత్రి, ఎమ్మెల్యే ఇళ్లు తగలబడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం చూస్తుంటే ఇది ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని అర్ధమవుతోంది. పోలీస్ వ్యవస్థను మీ చేతుల్లో పెట్టుకొని దాడులకు జనసేన కారణమని మాట్లాడటం సిగ్గుచేటు.

**అంబేద్కర్ గారి పేరు వాడుకొంటూ... ఆయనిచ్చిన స్ఫూర్తిని వదిలేశారు**

ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ పట్ల గౌరవభావం ఉంటుంది. ఆయన పేరును వివాదాలకు కేంద్ర బిందువుగా మార్చడం దురదృష్టకరం. అంబేద్కర్ పేరును రాజకీయ ప్రయోజనాలకు వాడుకొని వదిలేస్తున్నారు తప్ప ఆయన అందించిన స్ఫూర్తిని కొనసాగించడం లేదు. వైసీపీ ప్రభుత్వానికి నిజంగా ఆయన మీద ప్రేమ ఉంటే రాష్ట్రంలో 26 జిల్లాలు ఉండగా ఒక్క కోనసీమకే ఆయన పేరు ఎందుకు పెట్టాలని అనుకుంటోంది? కడప జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టొచ్చు కదా? కనీసం కడప జిల్లాలో ఒక ప్రాంతానికైనా ఆ మహనీయుడి పేరు పెట్టారా? జిల్లాకు పేర్లు పెట్టేటప్పుడు చాలా సున్నితంగా వ్యవహరించాలి.

**ఎస్సీల భూములు 11వేల ఎకరాలు లాక్కొన్నారు**

ఎస్సీలపై నిజంగా ప్రేమ ఉన్నట్లు నటిస్తోన్న వైసీపీ ప్రభుత్వం మూడేళ్లుగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.10 వేల కోట్లను వివిధ సంక్షేమ పథకాలకు దారి మళ్లించింది. ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం దళితుల భూములు 11 వేల ఎకరాల మేర లాక్కున్నారు. సివిల్స్, గ్రూప్-1 పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఎస్సీ యువతకు ఫీజులు ఆపేశారు. హైదరాబాద్, ఢిల్లీ లాంటి చోట్ల మెరుగైన శిక్షణ పొందే అవకాశం లేకుండా చేశారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేశారు. ఇన్ని రకాలుగా వాళ్లకు రావాల్సిన పథకాలను ఆపేసి... వాళ్ల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు మాయ చేస్తోంది.

**వైసీపీకి వ్యతిరేకంగా ఏం చేసినా తప్పే**

ఎస్సీల గురించి మాట్లాడుకోవాలంటే.. అమరావతికి చెందిన ఎస్సీ రైతుల మీదే ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించింది. సామర్లకోట మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎస్సీ యువకుడు శ్రీ గిరీష్ బాబు వైసీపీ నాయకుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. కొద్దిరోజుల క్రితం కడప జిల్లా ప్రొద్దుటూరులో దళిత బాలిక మానమర్యాదలు తీసేశారు. పలమనేరులో మిస్బా అనే 10వ తరగతి బాలిక వైసీపీ నాయకుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. విశాఖలో ఓ మంత్రి పోలీసు అధికారిని కాలర్ పట్టుకుని బెదిరించారు. కోర్టు వీళ్లకి వ్యతిరేకంగా జడ్జిమెంట్ ఇస్తే న్యాయమూర్తులు, వాళ్ల కుటుంబ సభ్యులపై కామెంట్స్ చేస్తారు. ఉద్యోగులు జీతాలు రావడం లేదని రోడ్డు మీదకు వస్తే వాళ్లదే తప్పంటారు. కరోనా సమయంలో నర్సీపట్నంకు చెందిన డాక్టర్ సుధాకర్ ప్రభుత్వం సరిగా లేదని మాట్లాడినందుకు ఆయన్ను మానసికంగా చిత్రవధ చేసి చనిపోయేలా చేశారు. మత్స్యపురి పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన ఎస్సీ వర్గానికి చెందిన మా ఆడబిడ్డను వేధించి ఇంటి మీద దాడి చేసి ఆ నివాసాన్ని కూల్చేశారు.

**ఎమ్మెల్సీ మాజీ డ్రైవర్ హత్యోదంతం పక్కదారి పట్టించేందుకే**

కేంద్ర మంత్రి రాందాస్ అథావలే బీఎస్పీ నాయకులు అడిగిన ప్రశ్నకు చెప్పిన లెక్కల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో దక్షిణ భారత దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 5,857 దుర్ఘనలు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా, సీతానగరంకు చెందిన వరప్రసాద్ అనే ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన యువకుడు వైసీపీ నాయకుల వేధింపులకు, శిరోముండనం చేశారన్న కోపంతో ఏకంగా రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కి నక్సల్స్‌లో చేరేందుకు అనుమతి కోరుతూ లేఖ రాసిన పరిస్థితి. ప్రకాశం జిల్లా, కొండేపి గత నెలలో రామబ్రహ్మం అనే అతని మీద వైసీపీ నాయకులు అటాక్ చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు కొత్త ఎత్తుగడ మొదలు పెట్టారు. ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర పని చేసిన డ్రైవర్ హత్యోదంతం అందరిలోనూ కలకలం రేపింది. ఆ మర్డర్ కేసును పక్కదారి పట్టించాలనే దురుద్దేశంతోనే కోనసీమ చిచ్చుకు అధికార పక్షం తెరలేపింది. వైసీపీ ప్రభుత్వం పట్ల ఎస్సీల్లో ఉన్న వ్యతిరేకతను మళ్లించే ప్లాన్ లో భాగంగానే వారి ఇళ్ల మీద వారే దాడులు చేయించుకున్నారు. నిజంగా దాడులు జరిగే పరిస్థితులు ఉన్నప్పుడు 144 సెక్షన్ విధించి మీ మంత్రుల ఇళ్ల వద్ద వేల సంఖ్యలో పోలీసుల్ని ఎందుకు మోహరించలేదు? ఒక్క మాట మాట్లాడితేనే వందల మంది పోలీసుల్ని పెడతారే. అలాంటిది ఇంత తీవ్రంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థను ఎందుకు అప్రమత్తం చేయలేదు. దీని వెనుక డిజైన్ ఉంది. గొడవ జరగాలని వైసీపీ నాయకులు కోరుకున్నారు.

**ఇన్ని తప్పులు మీరు చేసి మమ్మల్ని అంటారా?**

రాష్ట్ర హోంమంత్రిని అడుగుతున్నాను... కోడికత్తి ఘటన కేసు ఏమైంది? దాని విచారణ ఎంత వరకు వచ్చింది? వివేకానంద రెడ్డి హత్య కేసు ఏమయ్యింది? ఒక రోజు గుండెపోటు వచ్చిందన్నారు. తర్వాత లేదు చంపేశాం న్నారు. గుండెపోటు నుంచి గొడ్డలి పోటు వరకు పట్టుకొచ్చారు. ఇవన్నీ వారు చెప్పిన కథనాలే. విశాఖలో సీఐఎస్ఎఫ్ ఆధీనంలో ఉన్న ఎయిర్ పోర్టులో ఇప్పుడున్న ముఖ్యమంత్రి మీద దాడి జరిగితే ఆ రోజున ఏం మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పోలీసుల్ని నమ్మలేము... తెలంగాణ పోలీసులు కావాలన్నారు కాదా. ఈ రోజు అదే పోలీసు వ్యవస్థను శాసించే స్థితిలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు కోడికత్తి కేసు మీద విదారణ ఎందుకు జరగడం లేదు. నిందితులకు ఎందుకు శిక్ష పడలేదు. విచారణ జరగకపోగా వారికి సంబంధించిన వారికి పదవులు, ఇచ్చారని, విన్నాను. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత మా తండ్రి మరణం అనుమానాస్పదం, ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటూ ఢిల్లీ వరకు వెళ్లే ఇప్పటి వరకు తేల్చలేకపోయారు. ఇన్ని తప్పులు మీ దగ్గర పెట్టుకుని మీ మీద మీరే దాడులు చేయించుకుని సానుభూతి పెంచుకునే స్థాయిలో మీరుండి మమ్మల్ని అనడం భావ్యమా? అలాగే ఒక ఆడ బిడ్డ మానమర్యాదలకు భంగం వాటిల్లితే తల్లి పెంపకం సరిగా లేదని మాట్లాడం ఎంత వరకు సబబు?

**కుల ఘర్షణలు రావణ కాష్టం లాంటివి**

మేము సమాజం, కులాలు కలిసి ఉండాలని కోరుకునే వాళ్లం. 2018లో ఇదే తూర్పు గోదావరి జిల్లాకు వెళ్ళి అన్ని కులాలను కూర్చోబెట్టి మాట్లాడి ఐక్యత తీసుకు వచ్చాం. మా గురించి మీరు అలా మాట్లాడడం భావ్యం కాదు. మీ వద్ద ఇన్ని తప్పులు పెట్టుకుని మీరా మాకు చెప్పేది. ఈ రోజున ఒకటే కోరుకుంటున్నాం. ఉభయ గోదావరి జిల్లాలు కావచ్చు, రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాలు కావచ్చు. కులాల ఘర్షణలు రావణ కాష్టం లాంటివి. ఇవి ఒక్కసారి రాజుకుంటే ఆరవు. దీనికి వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. గతంలో తునిలో మీరేం చేశారో అందరికీ తెలుసు. ప్రీ ప్లాన్డ్ గా బోగీలు తగులబెట్టించేసి దాన్ని ఇంకొకరి మీదకు తోసేశారు. ఈ రోజున మీ సొంత మంత్రులు, ఎమ్మెల్యేల మీద మీరే దాడి చేయించుకుని మీరే మాట్లాడుతున్నారు. యువత కూడా అడగాల్సింది పోయి. ఇలాంటి పరిస్థితుల్లోకి నెడుతున్నారు. ఇలాంటి కుత్సితపు రాజకీయ పోకడలు, విభజన రాజకీయాలు చేసే నాయకుల పట్ల యువత అప్రమత్తంగా ఉండి. దయచేసి యువత భావోద్వేగాలకు లోను కావద్దు. ప్రతి ఒక్కరికీ ఇది నా విన్నపం. ఒక్కసారి ఇలాంటి గొడవలు మొదలైతే ఆగవు. అవి దేశమంతా అంటుకునే పరిస్థితులు ఉంటాయి. చాలా సున్నితంగా, బాధ్యతగా వ్యవహరించాలి.

**మాట అనే ముందు ఆలోచించి మాట్లాడండి**

మరీ ముఖ్యంగా అది వైసీపీ మంత్రి వర్గం బాధ్యత. మీరు నోటికి వచ్చిందల్లా మట్లాడడం తప్పు. గొడవలు తగ్గించే ప్రయత్నం చేయండి. పెంచే ప్రయత్నం చేయవద్దు. గొడవలు మీరే సృష్టించి దాన్ని పెంచి పెద్ద చేసే పరిస్థితిలో ఉన్నారు. వైసీపీలో మేధావులు ఉన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి పెద్దలు ఉన్నారు. మీ అనుభవం కులాల విచ్చిన్నానికి దారి తీస్తే ఒకసారి మీ పెద్దరికాన్ని గురించి మీరే ఆలోచించుకోవాలి. మీ మీద నాకు గౌరవం ఉంది. జరుగుతున్న సంఘటనలు ఒకసారి సరి చూసుకోండి. ఒక మాట అనే ముందు ఆలోచించుకోండి. యువత కూడా దయచేసి భావోద్వేగాలకు లోను కావద్దు. సంయమనం పాటించండి. వారు 30 రోజులు గడువిచ్చారు. కోనసీమ వాసులు మీ నిర్ణయం మీరు తీసుకోండి. ఇబ్బంది అయితే రెఫరెండం అడగండి. లేదంటే కోనసీమ వాసులంతా కలసి మీ నిర్ణయం మీరు తీసుకోండి. కోనసీమలో అన్ని కులాలు ఉన్నాయి. అంతా కలిసే నిర్ణయం తీసుకోండి. ఎలాంటి దాడులకు తావివ్వకుండా శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా తోడ్పాటునందించండి.

**శాంతిభద్రతల్ని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీస్ శాఖదే**

పోలీస్ శాఖ వారికి నా విన్నపం. వీరంతా సివిల్ సర్వీసెస్ నుంచి వచ్చినవారు. మీరే పక్కన ఉండి రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న వ్యక్తుల గురించి ఏమీ మాట్లాడకుండా, రేపటి రోజున సమాజం విచ్చిన్నం అయిపోతే మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది. దీనికి మీదే మోరల్ అబ్లిగేషన్ అవుతుంది. అందుకే మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినా శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన మీరు, వ్యవస్థల్ని పరిరక్షించాల్సిన ఐఏఎస్‌లు బాధ్యత తీసుకోండి. మంత్రి వర్గంలో ఉన్న వారికి వారు చేస్తున్న తప్పులు చెప్పి సరిదిద్దండి.

**అంతా ఆహ్వానించే పరిస్థితులు కల్పించాలి**

జిల్లాల విభజన చేసినప్పుడు మొదట బాలాజీ జిల్లా అని పేరు పెట్టారు. అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడు దాన్ని తిరుపతిగానే కొనసాగించారు. మరి ఇక్కడ ఎందుకు అభ్యంతరం వచ్చింది. నిన్నటి గొడవ ఒక కులానికి సంబంధించింది కాదు. నేను ఒక కులానికి పిలుపునివ్వడం లేదు. మొత్తం కోనసీమ వాసులంతా సంయమనం పాటించాలని పిలుపు ఇస్తున్నాను. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు మహానుభావుడు. ఆయన పేరు పెట్టాలంటే అంతా ఆహ్వానించే పరిస్థితులు కల్పించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లి అందరితో మాట్లాడాలి. ప్రేమగా చెప్పి వివరిస్తే ప్రజలు వింటారు. అయినా అంబేద్కర్ లాంటి మహానుభావుడ్ని ఒక్క జిల్లాకు పరిమితం చేస్తామా? అంతర్జాతీయ స్థాయిలో ఎంతో మంది మేధావులు ఆయన్ని కొనియాడారు. ఆయన్ను నిజంగా గౌరవించాలి అంటే ఎస్సీ సబ్ ప్లాన్ సక్రమంగా అమలు చేసి వారి కాళ్ల మీద వారు నిలబడే పరిస్థితులు కల్పించాలి.

**మా ప్రభుత్వంలోనైనా కచ్చితంగా రెఫరెండం పెడతాం**

ఇది ప్రజాస్వామ్యం. ఏకస్వామ్యమో, కులస్వామ్యమో కాదు. అభ్యంతరాలు ఉంటే రెఫరెండం పెట్టాలి. నేను కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెడదామనుకున్నప్పుడు మా ప్రభుత్వంలో అయినా కచ్చితంగా రెఫరెండం పెడతాం.

ఆ దిశగానే ముందుకు వెళ్తాం. కొం త మంది రాజకీయ నాయకులు ఎప్పుడూ కులాలు కలవ కూడదు, గొడవలు పడుతూనే ఉండాలని కోరుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్ని కులాల మధ్య వివాదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడం కిందే చూస్తాను. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తులు ఉన్నతమైన వ్యక్తులు అయితే ఇంత గొడవలు జరిగేవి కాదు. ప్రభుత్వమూ చేతులు కట్టు కుని కూర్చునేది కాద”ని అన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో మండల కమిటీల నియామకం

**ఉరవకొండ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని మండలాల కమిటీ నియామకం ఏవిధంగా పూర్తి చేయాలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ.వరుణ్ సూచనల మేరకు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలోని జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ అధ్యక్షతన 5 మండలాలలో జనసేన కమిటీలు ఏర్పాటు చేశారు.

జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యక్రమాలు చేస్తూ ఉన్న కార్య కర్తలను గుర్తించి వారికి మండల కమిటీలలో స్థానం కల్పించారు. ?

అలాగే కౌలు రైతుల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగే ంద్ర, కార్యదర్శులు రాపా ధనంజయ, చం ద్రశేఖర్, గౌతమ్ కుమార్, సం యుక్త కార్యదర్శి విజయ్ కుమార్, కార్యక్రమాల నిర్వహణ సభ్యులు అజయ్ 5 మండలాల అధ్యక్షులు చంద్రశేఖర, కేశవ, గోపాల్, సుదీర్, నగేష్‌తో పాటుగా నియోజకవర్గ ముఖ్య నాయకులు, కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న తిరుపతిపై వైసీపీ సీతకన్ను

- 8నెలల్లో బంగ్లా కట్టుకున్న పుష్ప శ్రీవాణి.. మూడేళ్లయినా తోటపల్లిలో పడదోసిన దేవాలయం పూర్తి చేయించలేదు
- గ్రామాల్లో నిర్మించే రామాలయాల కంటే తక్కువ చేసి కడుతున్నారు
- ఆలయంలో వసతులు లేక తగ్గిన భక్తుల రద్దీ
- విధులకు డుమ్మాకొడుతున్న ఈఓ
- మహిమగల వెంకన్నకు పంగనామాలు పెడుతున్నారు
- జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరి



**విజయనగరం, (జనస్వరం) :** చిన్న తిరుపతిగా పేరు గాంచిన తోటపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంపై పాలకులు, అధికారులు సీతకన్ను వేశారని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలూరి బాబు అన్నారు. ఆదివారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లిలో స్వయంభూగా వెలసిన మహిమగల వెంకన్నకు వైసీపీ పాలకులు, దేవాదాయశాఖ అధికారులు పంగనామాలు పెడుతున్నారన్నారు. వాస్తు పేరుతో పూర్వీకులు అద్భుతంగా నిర్మించిన వేంకటేశ్వరుని దేవాలయాన్ని పడదోసి 2018లో రూ.83 లక్షల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. అదే కురుపాం ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి మాత్రం పెద్ద బంగ్లాను 6 నుండి 8 నెలల కాలంలో కట్టేసుకున్నారు. అదే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన తాడేపల్లి ప్యాలెస్‌ను 6 నెలల్లో కట్టేసుకున్నారు. కానీ కలియుగ ప్రత్యక్ష దైవం, స్వయంగా వెలసిన ప్రఖ్యాత గాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మాత్రం మూడేళ్ళు అయినా నిర్మాణం పూర్తి చేయలేదు. ఒకప్పుడు ఉత్తరాంధ్ర ప్రాంతాలు రాజమండ్రి, కాకినాడ, ఒడిశా తదితర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి ఇక్కడ పెళ్లిళ్లు చేసుకునేవారు. వసతులు లేక ఇప్పుడు భక్తులు రావడం లేదు. మరుగుదొడ్లు, వసతి, స్నానపు గదులు తదితర సౌకర్యాలు లేక భక్తుల రద్దీ తగ్గింది. అసలు దేవాలయ నిర్మాణం కూడా గ్రామాల్లో కట్టుకునే చిన్నపాటి రామాలయంలాగా కడుతున్నారు. ప్రసిద్ధగాంచిన దేవాలయ నిర్మాణం అలానే చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తాత్సారం వలన చిన్నతిరుపతిగా పేరుగాంచిన తోటపల్లి కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. తోటపల్లి దేవాదాయాన్ని దేవాదాయ శాఖ నుండి తప్పించి టీటీడీకి అప్పగించాలి. నాయిబ్రాహ్మణులకు జీతాలు పెంచి సకాలంలో జీతాలివ్వాలి. అలాగే భక్తులు రద్దీ తగ్గడంతో దేవుణ్ణి నమ్ముకొని ఉన్న చిరువ్యాపారులు తదితరులు భక్తులు రాకపోవడంతో జీవనం కష్టమవుతోందని వాపోతున్నారు. ఈఓ ఆలయానికి రావటం లేదని, భక్తులు ఇచ్చిన విరాళాలు, దేవాలయ ఆదాయంపై కూడా ఆరోపణలు వస్తున్నాయి. కాబట్టి వాటిపై విచారణ చేపట్టాలని సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆముదాలవలస, (జనస్వరం) :** స్థానిక పనుకుపర్తి గ్రామంలో ఇటీవల పిడుగుపాటుతో చిన్నారి డిల్లీశ్వరి (మేఘన) (13) చనిపోయింది. జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారంతో రూ.12 వేల ఆర్థిక సాయం అందించి, ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం కూడా అందినంత వరకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. అలాగే చిన్నారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవడానికి, ముందుకు వచ్చిన టువంటి మన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపీటీసీ అంపిలి విక్రమ్, జనసేన పార్టీ నాయకులు రాజేష్, మౌళి, సంఘం నాయుడు, నరేష్, శ్రీను, గణేష్, ఆనంద్, సురేష్, కాశీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు




**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం నియోజకవర్గం స్థానిక గుంకలాం గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ముఖ్య అతిధిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గంలో స్థానికంగా ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా మా జనసైనికులు అందుబాటులో ఉంటారని, అలాగే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజాసమస్యలపై పోరాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ ప్రజాసేవలో మమేకమై అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఇదే విధంగా విజయనగరం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జనసేన పార్టీ కార్యాలయాలు త్వరలో ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన గుంకలాం గ్రామ జన సైనికులకు, విజన్ హెల్త్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం హెల్త్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా నాయకులు లాలిశెట్టి రవితేజ, యువజన నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, మండల కో-ఆర్డినేటర్ చంద్ర నాయుడు, నియోజకవర్గ నాయకులు పతివాడ చంద్రశేఖర్, కునుకు రమణ, లెంక రమణ, సిడగాం నారాన్నాయుడు, లెంక సత్తిబాబు, కెల్ల అప్పలనాయుడు, పైలా రాంబాబు, బొద్దుల సన్యాసి రావు, కునుకు రాంబాబు, కునుకు మణి, గుంకలాం గ్రామ జనసైనికులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని మెడికల్ క్యాంపు విజయవంతం చేశారు.

## అగ్ని బాధిత కుటుంబానికి పరామర్శ

**అనకాపల్లి జిల్లా (జనస్వరం) :** ఎస్ రాయవరం మండలం గోకులపాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని జనసేన సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి తనయుడు గెద్దం ఆకాష్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నెలరోజులు సరిపడా నిత్యావసర సరుకులు బియ్యం బస్తాతో పాటు ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి మధు, పెట్టిగొళ్ళపల్లి శంకర్, లింగంపల్లి ప్రసాద్ నల్ల రాజు, నల్ల రత్నాజీ, తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికుడికి ఆర్థిక సాయం




**పాతపట్నం, (జనస్వరం) :** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉన్న పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం జనసైనికుడు అభిషేక్‌కి జనసేన పార్టీ తరపున 20వేల రుపాయలు ఇంచార్జీ గేదెల చైతన్య హాస్పిటల్ కి వెళ్లి సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిషేక్ పూర్తిగా కోలుకునే వరకు జనసేన పార్టీ అలాగే జనసైనికులు అందరూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వైద్య సిబ్బందిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత




**చిత్తూరు, (జనస్వరం) :** ప్రభుత్వాలు తమ వార్షిక ప్రణాళికలో గానీ, తమ ఐదేళ్ల కాలంలో గానీ ప్రాముఖ్యతను ఇచ్చే ప్రధాన అంశాలలో "ప్రజారోగ్యం" ఒకటి. వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు సౌకర్యాలు కల్పించడం, ఆయా వ్యాధులకు సంబంధించిన డాక్టర్స్, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యమని తెలిపారు. దాంతోపాటు వైద్య పరీక్షలకి సంబంధించిన పరికరాలను, సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పేదలు, సామాన్యులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుంటారని, అక్కడి సిబ్బందిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై చాలా ఎక్కువగా ఉందని తెలిపారు. కానీ ఏపీలో మాత్రం వైద్య సిబ్బందిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మెరుగైన వసతులు లేక, రోగుల సంఖ్యకు తగ్గ సిబ్బంది లేక పోవడం వలన ఉన్న వారి మీద అధిక పని భారం పడిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి చాలవు అన్నట్లు ఇప్పుడు కొన్ని జిల్లాల్లో వైద్యులకు, వైద్యసిబ్బందికి మూడు నెలల నుంచి జీతాల్లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సరైన సమయానికి జీతాలు జీతం అంద క ఇబ్బందులు పడుతున్న ప్రకాశం జిల్లా డీసీహెచ్ఎస్ చిన్నపిల్లల అధికారి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న విడియో సామాజిక మాధ్యమాల్లో చూసి చాలా బాధ అనిపించిందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి, దేశంలో మనది గొప్ప వైద్య విధానం అని మీడియా సాక్షిగా మీరు ప్రకటిస్తున్నారు. కానీ వాస్తవంలో వైద్యులకు, వైద్యసిబ్బందికి కనీసం నెల వారి జీతాలు సమయానికి ఇవ్వలేకపోతున్నారని వాపోయారు. జీతాల్లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది అవసరాలు తెలుసు కుని త్వరగా వారి జీతాలు విడుదల చేయాలని జనసేన పార్టీ తరపున డిమా ండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## అమ్మఒడి పథకం మోసపూరితం

- అమ్మఒడి పేరుతో నెలనెలా వందకు పదిహేను రూపాయల లెక్కన వడ్డీ వసూలు చేస్తున్నారు
- వైసీపీ ప్రభుత్వ మోసాలపై ఎంతో చైతన్యంతో మాట్లాడిన మహిళలు
- ఆరో రోజు పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట ఆరో రోజున కిసాన్ నగర్ ప్రాంతంలోని సింహపురి కాలనీలో జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించిన కేతంరెడ్డి ఎదుట స్థానికులు అనేక సమస్యలను తెల్పుతూ వైసీపీ ప్రభుత్వ తీరుని ఎండగట్టారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ కిసాన్ నగర్ సింహపురి కాలనిలో మహిళలు వైసీపీ ప్రభుత్వ మోసాలను తెలుసుకోవడంలో ఎంతో చైతన్యంతో ఉన్నారని తెలిపారు. అమ్మఒడి పేరుతో ఏడాదికి పదిహేను వేల రూపాయలు వేస్తానన్న సీఎం జగన్ మొదటి ఏడాది వేశారని, రెండో ఏడాది వేయలేదని, ఇప్పుడు మూడో ఏడాదిన పదిహేను వేలు కాదు పన్నెండు నుండి పదమూడు వేల రూపాయలు వేస్తామని అంటున్నారని, దానికి కూడా అనేక మందిని కుంటి సాకులు చూపి పథకం నుండి తొలగించారని వాపోయారన్నారు. అసలు ఈ అమ్మఒడి అనే పథకం చాలా మోసపూరితంగా ఉందని, ఎవరైనా డబ్బులు అప్పు ఇస్తే మనకు నెలకు వందకి రెండు నుండి మూడు రూపాయల వడ్డీ పడుతుందని, కానీ సీఎం జగన్ డబ్బులు వేసి ప్రతి నెలా చెత్త పన్ను, పెరిగిన కరెంట్ ఛార్జీలు, నిత్యావసర ధరలతో వడ్డీ వసూలు చేస్తున్నారని మహిళలు తెలిపారన్నారు. ప్రతి కుటుంబం సగటున నెలకు రెండు వేల రూపాయలకు పైగా భారాన్ని భరిస్తోందని, ఈ లెక్కన చూస్తే సీఎం జగన్ అమ్మఒడి డబ్బులపై నెలకు వందకి పదిహేను రూపాయల వడ్డీ పొందుతున్నారని మహిళలు తెలిపారన్నారు. బటన్ నొక్కి ఉచితంగా డబ్బులు పంచుతున్నామని ప్రచారం చేసుకుంటూ మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వ తీరుపై మహిళల్లో ఇంత చైతన్యం తనకు ఆశ్చర్యం కల్గించిందని చెప్తూ కేతంరెడ్డి వారిని అభినందించారు. 2009, 2014, 2019 ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌కి ఓటువేశారని, నెల్లూరు సిటీ మాత్రం అభివృద్ధి కాలేదు కానీ అనిల్ మాత్రం 500 కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నాడని, వైసీపీకి ఓటు వేసే పొరపాటు మరోసారి చేయొద్దని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాదరణ నేత జగన్ జగన్నాథపురాన్ని ఆదుకోలేరా?

### జనసేన నాయకులు యుగంధర్ పొన్న

**కార్వేటి నగరం, (జనస్వరం) :** కార్వేటి నగరం మండలం, ఎల్ ఆర్ పేట పంచాయతీ, జగన్నాథ పురం ఎస్టీ కాలనీలో జనసేన పార్టీ కార్వేటినగరం మండల కమిటీ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ జనాధరణ నేత అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి జగన్నాధపురాన్ని ఆదుకోలేరా? నిరుపేదలకు నివాసం నిర్మించలేరా? అందులోనూ షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు అండగా నిలబడలేదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కిలోమీటర్లు తారు రోడ్డు సౌకర్యం లేక ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆకస్మాత్తుగా ఆసుపత్రికి వెళ్లాలంటే



ప్రయాణానికి అనుకూలమైన రోడ్డు సౌకర్యం లేదని, మహిళలు ఆసుపత్రికి వెళ్లాలంటే వెళ్లలేనటువంటి పరిస్థితి, అననుకూలమైన ఇబ్బందుల మధ్య జీవనం సాగిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులకు వెంటనే తారు రోడ్డు నిర్మించి సౌకర్యవంతమైన ప్రయాణానికి త్వరితగతిన పనులు ప్రారంభించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. మద్యం షాపులు ఏర్పాటు చేయడంలో ఉన్న శ్రద్ధ మందికి మేలు చేయడంలో లేదని తెలిపారు. బండి రాక రేషన్ లేక, ఎఫ్ పి షాపుకి వెళ్లాలంటే తలప్రాణం తోక్కొస్తుందని ఎద్దేవా చేశారు. గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా బండి కోసం జనాలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. మేలు అంటే బటన్ నొక్కడం కాదు, బతుకులను మార్చడం, బతుకులకు భరోసా కల్పించడం అని తెలియజేశారు. రాజు విఫలం చెందారు, మంత్రి మరీ ఘోర విఫలం చెందారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం అంటే ఇదేనా అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులు అన్నామలై, ఉపాధ్యక్షులు విజయ్, శ్యాం ప్రసాద్, సెల్వి, ప్రధాన కార్యదర్శులు నరేష్, దేవేంద్ర, హరీష్, మండల కార్యదర్శి నరసింహులు, రూపేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘువ, జనసైనికులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి హటావో - టీటీడీ బచావో

### తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి (జనస్వరం) :** రాష్ట్రంలో జగన్ రెడ్డి ఏ విధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాడో అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మారెడ్డి ఓ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని రాక్షస పాలన కొనసాగిస్తున్నాడని జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో జనసేన నాయకులు రాజా రెడ్డి, రాజేష్ యాదవ్, మునస్వామి, సుమన్, హేమ కుమార్, కిషోర్, సాయి దేవ్ లతోకలిసి మీడియాతో ఆయన మాట్లాడుతూ పాలక ప్రజాప్రతినిధుల లెటర్లను వినియోగించుకుంటూ ధర్మారెడ్డి ఆయన ప్రమేయం లేనట్లుగా, ధర్మపాలన కొనసాగిస్తున్నట్లు నటిస్తూ శ్రీవారి దర్శనాలలో అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తనకు ఫోన్ చేసి ధర్మారెడ్డి టీటీడీలో కొనసాగే ప్రసక్తే లేదని చెప్పారని, ఇలాంటి అధర్మ ధర్మారెడ్డిపై హైకోర్టు కూడా వెళతామన్నారు. టీటీడీ ఉద్యోగులు ధర్మారెడ్డికి భయపడాల్సిన అవసరం లేదని, మా పోరాటం అంతా టీటీడీ ఉద్యోగస్తులు, అటవీ కార్మికులు, ఎఫ్ఎంఎస్ కార్మికుల కోసమేనని టీటీడీ ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

## ప్రసాదం వితరణ



**గజపతినగరం (జనస్వరం) :** నరవ గ్రామంలో గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ భద్రమ్మ తల్లి, బంగారమ్మతల్లుల పండుగ సందర్భంగా మే 23, 24 తేదీల్లో గజపతి నగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ అండ్ నరవ జనసేన నాయకులు ప్రతీరోజు గ్రామమంతా నాలుగు ట్రాక్టర్ల ట్యాంక్ వాటర్ సప్లై చేస్తూ, మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తూ, పులిహోర, బూందీ, ప్రసాదాన్ని గ్రామస్తులందరికి పంచిపెట్టారు. మంగళవారం జనసేన నాయకులు మర్రాపు సురేష్ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులకు, భక్తుల కు ప్రసాదాన్ని, మజ్జిగను పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మర్రాపు సురేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ పోరాడటంతో పాటు, ప్రజలకు సేవలు అందించడంలో కూడా ముందు ఉం టుందని, పండుగ చివరి రోజైన బుధవారం కూడా ఈ సేవలు, ప్రసాదం విత రణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరవ జనసేన నాయ కులు రాంబాబు, రాజు, జనసేన పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఆదాడ మెహనరావు, మిడతానా రవి కుమార్, దంతులూరి రామచంద్ర రాజు, భాస్కర్, పండు, త్యాడ రామ కృష్ణారావు(బాలు), ఆదినారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల

**నిడదవోలు (జనస్వరం) :** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కె.సావరం గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతులకు 30 కోట్ల రూపాయలతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య, జిల్లా సంయుక్త కార్యదర్శి సాదా వెంకట్, చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ కటకం రామకృష్ణ, సావరం ఎంపీటీసీ కాకర్ల కరుణాకర్, ఉండ్రాజవరం మండలం ప్రెసిడెంట్ వీరమళ్ల బాలాజీ, సావరం జనసేన ప్రెసిడెంట్ నార్ని రామకృష్ణ, నిడదవోలు నాయకులు ఏఎన్ఆర్ ఉండ్రాజవరం మండలం జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసైనికులపై అక్రమ కేసులు సరికాదు

**- పార్టీ వారికి అండగా ఉంటుంది**

**- ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు**



**ప్రకాశం, (జనస్వరం) :** జనసైనికులపై అక్రమంగా సోషల్ మీడియాని ఆధా రంగా చేసుకుని ప్రస్తుత వైసిపి నాయకులు దర్శిలో పెట్టిన పోలీసు కేసును వ్యతిరేకిస్తూ జనసైనికులకు అండగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు మీడియా మిత్రులతో దర్శిలో మాట్లాడారు. ఈ సమావేశంలో వరికూటి నాగరాజు మాట్లాడుతూ జనసైనికులపై ఎక్కడైనా సరే అక్రమంగా కేసులు పెడితే ఒప్పుకునేది లేదని, భవిష్యత్తులో జనసేన పార్టీ అధి కారంలోకి వస్తుందని, అలాగే సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల ద్వారా కావాలని జనసైనికులను టార్గెట్ చేసుకొని కేసును పెట్టారని, వెంటనే దర్శి పోలీస్ స్టేషన్లో పెట్టిన కేసును వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రమంతటా నిరసన గలం జనసేన పార్టీ తరపున వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డి.ఈ.ఓ బద్దుల లక్ష్మయ్య, గణప శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి ఆకుల జగదీష్, దర్శి జనసేన పార్టీ నాయకులు షేక్ ఇర్షాద్, ఉప్పు హర్ష, యర్రంశెట్టి చిరంజీవి, సందు కోటి, నీలిశెట్టి ప్రభు, పుప్పాల వసంత్, పెండ్లి బద్రి, దర్శి నియోజకవర్గ జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీరు వాటర్ ట్యాంకు నిర్మించాలి

### ఆత్మకూరు జనసేన నాయకులు డిమాండ్



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో సంగం మండలంలోని దువ్వూరు గ్రామంలో తాగు నీరు నిల్వ పరిచే సుమారు 3000 నుంచి 5000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. తాగు నీరు నిల్వ చేసే వాటర్ ట్యాంక్ లేకుండా ఉండటం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జన సేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. కరెంటు ఉంటేనే మోటార్ల సాయంతో పం చాయతీ కుళాయిల ద్వారా తాగునీరు గ్రామ ప్రజలకు అందుతాయి. ప్రస్తుతం ఉన్న ఈ వైసీపీ ప్రభుత్వంలో కరెంటు కోతలు ఎక్కువగా ఉండడం వల్ల తాగు నీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ తాగునీరు సమస్య పోవాల ంటే. "తాగునీరు వాటర్ ట్యాంక్" ను నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో ఈ సమస్యను తీర్చే దిశగా జనసేన పార్టీ ప్రజల తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు గ్రామం జనసేన పార్టీ ఆరవ వార్డు నెంబర్ ఆకులేటి సుధాకర్, సంఘం మండల నాయకులు మల్లికార్జున్, సతీష్, శ్రీకాంత్, లింకులు, మస్తాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా వీర మహిళలు ఆత్మీయ సమావేశం



**కర్నూలు, (జనస్వరం) :** కర్నూలు జిల్లా జనసేన పార్టీ మహిళా సమీక్ష సమావే శంలో పాల్గొన్న రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీలో మహిళల కు ఉన్నత స్థానాన్ని పవన్ కళ్యాణ్ కల్పించారని ఈ అవకాశాన్ని, గౌరవాన్ని నిలబెట్టుకుంటూ జనసేన పార్టీని మహిళలు ముందుండి నడిపించాలని తెలి పారు. ఇది జనసేన పార్టీ అధికారంలోకి రావడం కోసమే కాదని రాష్ట్ర భవిష్య త్తు కోసం, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని, లేదంటే ఈ ప్రభుత్వం వల్ల మహిళలు ఎక్కువ నష్టపోతు న్నారని మహిళలను నమ్మించి మీఅన్నను, తమ్ముడినని, మి పిల్లలకు మేనమా మనని అమ్మ ఒడి పథకంలో రూ.2000ల కోత విధిస్తున్నాడని, ఇది కోతల ప్రభుత్వమని తెలియజేస్తూ ఆత్మహత్య చేసుకున్న రైతులకు పాస్ బుక్ లేదు, కౌలు కార్డు లేదన్న సాకుతో ప్రభుత్వం నుండి రావలసిన డబ్బును ఏదో ఒక సాకుతో ఆపి ప్రజలను వంచించి ఈ వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ మోసపూరిత నిర్ణయాలు, విధానాలు ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ప్రతి మహిళను కోరుకుం టున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాయ పాటి అరుణ, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యులు హసీనా బేగం, పసుపు లేటి పద్మావతి, జ్యోతి, పాణ్యం నియోజక వర్గ ఇంఛార్జ్ చింత సురేష్ బాబు, నాయకులు నక్కల మిట్ట శ్రీనివాస్, అనంతపురం జిల్లా మహిళా నాయకురాలు కాశెట్టి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గుంతల పూడ్చివేత

### మానవత్వం చాటుకున్న గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ నుంచి విజయవాడ వెళ్లే ఓవర్ బ్రిడ్జిపైన పూర్తిగా గుంతల మయంతో ప్రజలు ఇబ్బందులు గమనించిన పట్టణ జనసైనికులు సొంత నిధులతో గుంతలు పూడ్చారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు రామ కృష్ణ మాట్లాడుతూ గుడివాడ నుంచి విజయవాడ కు వేలాది వాహనాలు, నాయకులు అధికారులు తిరుగుతున్నారు, కానీ ఏ ఒక్క అధికారి నాయకుడు గాని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గోతులు వల్ల ప్రజలు ఇబ్బంది పడటంతో మా సొంత నిధులతో గోతులు పూడ్చినట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి వారు మున్సిపల్ అధికారులు రోడ్డు మీద ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేశారు. రోడ్డుపై వెళ్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు మండుటెండలో వాళ్ళు పడుతున కష్టాన్ని చూసి ప్రభుత్వం చేయలేకపోయినా మీ జనసైనికులు చేస్తున్నారని మీకు మీ నాయకుడుకు మంచి రోజులు వస్తాయంటూ పలువురు వాహనదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, జగదీష్, చింత దుర్గా రామకృష్ణ, నాగ సాయి, చరణ్, పలనాటి అజయ్, ఎమ్మెల్యే ప్రకాష్, నాగ శీను, మెకానిక్ మూర్తి, యువత పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పులివెందుల కేంద్రంగా భీమ్ రావ్ జిల్లా ఏర్పాటు చేయాలి

**- సీఎంను ఒప్పించే బాధ్యత సీనియర్ మంత్రులు తీసుకోవాలి**

**- బీసీ, ఎస్సీ, ఎస్టీల్ని ఏం ఉద్ధరించారని బస్సు యాత్రలు చేస్తున్నారు**

**- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్**



**విజయవాడ (జనస్వరం) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుని వివాదాల్లోకి లాగి రాజకీయంగా వాడుకుంటూ ఆ మహనీయుని ఖ్యాతిని తగ్గించేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. నిజంగా వైసీపీ ప్రభుత్వానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల చిత్తశుద్ధి ఉంటే కడప జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. వీలు కాని పక్షంలో 27వ జిల్లాను పులివెందుల కేంద్రంగా ఏర్పాటు చేసి భీమ్ రావ్ జిల్లాగా నామకరణం చేయాలని చెప్పారు. సీఎం సొంత నియోజకవర్గాన్ని ఈ విధంగా చేస్తే బాబాసాహెబ్ స్ఫూర్తి వెల్లడవుతుందన్నారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ "పచ్చటి కోనసీమలో అల్లర్లకు కారణమైన వైసీపీ నిర్ణయం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం. కులాల మధ్య చిచ్చుపెట్టే ఉద్దేశ్యంతో, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని ఉద్దేశపూర్వకంగానే వైసీపీ నాయకులు ఇలాంటి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే వైసీపీ ప్రభుత్వం జిల్లాల పేరు అంశాన్ని తెర మీదకు తెచ్చింది. ఇంత అల్లర్లు జరుగుతుంటే బాధ్యతగా స్పందించాల్సిన మంత్రులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాల పేర్లు మార్చడం ఒక నిరంతర ప్రక్రియ అని చెప్పారు. పేర్లు మార్చడంతోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు కూడ ఒక నిరంతర ప్రక్రియగా పెట్టుకోవాలని జనసేన పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. కడపకు వైఎస్ఆర్ కడప జిల్లా అని పేరు పెట్టారు. వైద్య వృత్తిలో ఉన్న వైఎస్ఆర్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్. ఆయన తీసుకున్న నిర్ణయాల వల్లే ఇవాళ కశ్మీర్ భారత భూభాగంలో ఉంది. అలాంటి గొప్ప వ్యక్తి పేరుని వివాదాల్లోకి లాగి రాజకీయంగా వాడుకుంటూ మహనీయుడి ఖ్యాతిని తగ్గించేందుకు వైసీపీ ప్రభుత్వం దుర్మార్గమైన పనులు చేస్తోంది. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కడపకు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ పేరుని పెట్టి దాన్ని నిరూపించుకోవాలి. 27వ జిల్లాగా బీమ్ రావ్ జిల్లాను పులివెందుల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ రెడ్డిని కోరుతున్నాం.

**- జనసేనకు అమలాపురం అల్లర్లకు సంబంధం లేదు**

మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్న మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే – పులివెందుల కేంద్రంగా భీమ్ రావు జిల్లా ఏర్పాటు గురించి సీఎం జగన్‌ని ఒప్పించాలి. సీనియర్ మంత్రుల్కైన ఆ ముగ్గురూ బాధ్యత తీసుకోవాలి. వైసీపీ వాళ్ళు అమలాపురం ఘర్షణల మీద పదే పదే మాట్లాడుతున్నారు. జనసేన పార్టీకి అక్కడ జరిగిన అల్లర్లకు సంబంధం లేదు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి ఫోటోలో అల్లర్లకు కారణంగా చెబుతున్న వ్యక్తి వైసీపీలో ఉన్న మేధావి, ప్రధాన సలహాదారు శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డితో దిగిన ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. వైసీపీ నాయకులు ముందుగా దానికి సమాధానం చెప్పాలి.

**- బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన ఏకైక పార్టీ వైసీపీ**

రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలను మోసం చేసిన ఏకైక పార్టీ వైసీపీ. కేవలం వారిని జెండాలు మోసే కూలీలుగా, ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే వాడుకుంటున్న మీకు ఏ అర్హత ఉందని ఈ రోజున సామాజిక భేరి పేరిట బస్సు యాత్ర చేపడతారు. మీరు ఏం సాధించారని, ఏ వర్గాలకు మంచి చేశారని యాత్ర చేస్తారు. మీరు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ మంత్రుల్ని తోలు బొమ్మల్ని చేసి ఆ వర్గాలను మోసగించేలా బస్సు యాత్ర చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం బీసీ రిజర్వేషన్ రద్దు చేసి 18 వేల మంది బీసీలకు స్థానిక ఎన్నికల్లో పదవులకు దూరమైనందుకా ఈ బస్సు యాత్ర. ఎస్సీ ఎస్టీల మీదనే అట్రాసిటీ కేసులు పెట్టినందుకా ఈ బస్సు యాత్ర. ముస్లింలు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ రద్దు చేసినందుకా ఈ యాత్ర. దుల్హన్ పథకం రద్దు చేసినందుకా, విదేశీ విద్యోన్నతి పథకం రద్దు చేసినందుకా, సబ్సిడీ రుణాలు రద్దు చేసి వెనుకబడిన వర్గాలను మోసం చేసినందుకా ఈ బస్సు యాత్ర. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు గడచిన మూడేళ్లలో కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు ఎంత? అందులో ఆ వర్గాల అభివృద్ధికి ఖర్చు చేసింది ఎంత శ్వేతపత్రం విడుదల చేయాలి. వెనుకబడిన వర్గాలను మోసం చేసింది కాక బస్సు యాత్రకు బయలుదేరేందుకు మంత్రులకు సిగ్గుండాలి. వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలంతా గ్రహించారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నార"న్నారు.

# మదనపల్లిలో టీం పిడికిలి పోస్టర్లు విడుదల

**మదనపల్లి (జనస్వరం) :** 30 కోట్లతో 3000 మంది కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్న పవన్ కళ్యాణ్ టీమ్ పిడికిలి పోస్టర్లను మదనపల్లి నియోజకవర్గంలో చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లి జనసేన నాయకులు తులసి శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, క్రిష్ణమూర్తి, వినయ్, అశోక్, భాను ప్రసాద్, రమేష్, శీనయ్య, స్రవంతి ఆవిష్కరించారు. దారం అనిత మాట్లాడుతూ టీమ్ పిడికిలి వారి కృషి పట్టుదల, జనసేనను గెలుపు దిశగా పయనించేందుకు దోహద పడుతుందని, ఇప్పటి వరకు ఎవరు చేయని వంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్న రాజా మైలవరపు టీమ్ పిడికిలి బృందానికి అభినందనలు తెలిపారు.

# పెళ్లి వేడుకలో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల

**ఆచంట (జనస్వరం) :** వడలి గ్రామంలో జనసేనపార్టీ మండల అధ్యక్షులు కంబాల బాబులు ఆధ్వర్యంలో వడ్డి వారి పెళ్లి వేడుకల్లో వదువరులచే జనసేన రైతు భరోసా యాత్ర టీం పిడికిలి పోస్టర్స్ ఆవిష్కరించారు. 30 కోట్లతో 3000 మంది కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్న పవన్ కళ్యాణ్ టీమ్ పిడికిలి పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్ పాల్గొన్నారు

# గోపి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి

## యుగంధర్ పొన్న



**చిత్తూరు (జనస్వరం) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం కండ్రిగ గ్రామం కె. గోపి పురిల్లు దగ్ధమైంది. షాట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా పూరిల్లు కాలియిన బాధిత కుటుంబాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరామర్శించారు. సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలపడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో లబ్ధిదారులైన ఈ కుటుంబానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేసి ఆ ఇంటి నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జనసేన పార్టీ తరఫున కూడా ఈ కుటుంబానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. మండల అధికారుల స్పందనకు అభినందనలు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు ఇలాంటి కుటుంబాలకు ఆదరణగా నిలవాలని, అన్ని విధాల ఆదుకోవాలని, తమ వంతు సహాయం వారికి అందించాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. కట్టుబట్టలతో మిగిలిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. మానవ సేవే మాధవ సేవని, ఇబ్బందుల్లో ఉన్న వారి పట్ల ఆపన్న హస్తం అందించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. రండి ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుందాం అని పిలుపునిచ్చారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వంట సామాగ్రి, బట్టలు, గ్యాస్ స్టవ్వు, సిలిండర్, ఇత్యాది వస్తువులు ఇవ్వడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జనసైనికులు, స్థానికులు ఉన్నారు.

# తాగునీటి పరిష్కారంలో బనగానపల్లె జనసేన నాయకులు విజయం



**బనగానపల్లె, (జనస్వరం) :** కోవెలకుంట్ల పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ సమస్య పరిష్కారం దిశగా బనగానపల్లి జనసేన నాయకులు పత్తి సురేష్, జిల్లా ప్రచార నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నబాబు, నాయకులు గురప్ప, బోధనం ఓబులేసు, నాగప్రసాద్, చిన్న కిట్టు, వేణు, అభిలాష్, విజయ్, హర్ష ఆధ్వర్యంలో తాగునీటి కోసం ఇబ్బందిపడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడంతో వారు కూడా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. పట్టణంలోని శ్రీరామనగర్ (దాసరి వీధి)లో మినరల్ వాటర్ ప్లాంట్ దాదాపు ఐదు సంవత్సరాల నుండి పని చేయకపోవడంతో అక్కడి ప్రజలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి, అలాగే ప్రైవేటు ప్లాంట్స్ నీటిని కొనుక్కుంటున్నారు. ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయడంతో నీటి సరఫరా జరుగుతున్నది. తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు అధికారులు, నాయకులకు జనసేన పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# దమ్ముంటే ప్రజల కష్టాలు తీర్చండి

## శ్రీకాకుళం జనసేన నాయకులు



**శ్రీకాకుళం (జనస్వరం) :** పలాస నియోజకవర్గం కంబాల రాయుడు పేటలో ముగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ, ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్యనారాయణ, ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు విచ్చేశారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానం నచ్చి ఆ గ్రామంలో సుమారు 100 కుటుంబాలు జనసేన పార్టీ కండువా వేసుకుని బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గ జనసైనికులు, నాయకులు ఈ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామాల్లో పర్యటిస్తున్న పాలకొండ జనసేన నాయకులు



**పాలకొండ (జనస్వరం) :** వీరఘట్టం మండలం, కీమ్మి గ్రామంలో పాలకొండ నియోజకవర్గం జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు పర్యటించారు. రైతులను కలిసి పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర లో బాగంగా 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారన్నారు. అలాంటి నాయకుడిని కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వివిధ విషయాలు గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. అలాగే వృద్ధులతో మాట్లాడుతూ సామాన్యులకు న్యాయం జరగాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. అలాగే జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసు అని అన్నారు. గాజు గ్లాస్ గుర్తుకే ఓటు వేసి భావితరాల భవిష్యత్‌కు శ్రీకారం చుట్టాలని ప్రజలకు వృద్ధులకు యువతకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# కోనసీమ అల్లర్లపై పలు అనుమానాలు

## జనసేన నాయకులు గెడ్డం బుజ్జి



**విశాఖపట్నం (జనస్వరం) :** అమలాపురంలో మంగళవారం జరిగిన అల్లర్లు ఘటనపై పాయకరావుపేటలో జనసేన పార్టీ కార్యాలయంలోని బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మీడియా సమావే శంలో మాట్లాడుతూ అమలాపురంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు అయనపై నమ్మకంతో జనసేన పార్టీ బలం పెరగడం చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం ఈ అల్లర్లకు జనసేన పార్టీ కారణమని రాష్ట్ర హోమ్ మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం మానేసి మా పార్టీపై బురద చల్లడం మానుకోవాలని కులాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని జనసేన పార్టీపై జనంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి నిందలు వేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నిరసనలు ద్వారా బుద్ధి చెప్పుతామని గెడ్డం బుజ్జి అన్నారు. అనంతరం బోడపాట్టి శివదత్ మాట్లాడుతూ నిజమైన అంబేద్కరిజం అంటే ఎస్టీ, ఎస్సీ కులాల అభివృద్ధి కోసం సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా విడుదల చేయండి. వారి విదేశాల చదువుల కోసం కేటాయించిన నిధులు ఆపకండి.. దయచేసి కుల చిచ్చు తెచ్చి ఇంకా తొక్కయాలన్న ఆలోచన మానుకొండని శివదత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, పల్లి దుర్గారావు, జగ్గన్న దొర, రాజరమేష్, బాబురావు, బిఎస్ఎన్ పాల్గొన్నారు.

## జనసేనలోకి వైసీపీ కార్యకర్తలు చేరికలు



**ధర్మవరం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ధర్మవరం నియోజకవర్గం ధర్మవరం పట్టణంలోని 13వ వార్డ్ యాదవ వీధికి చెందినటువంటి వైసీపీ కార్యకర్తలు తోండమల బాబు, ప్రశాంత్, సుబహాన్, చంద్రశేఖర్, రమేష్, మహబూబ్ బాషా, చందు, కార్తీక్, మన్సూర్, ఏజాజ్, షేక్ అయాజ్, జనసేన పార్టీలోకి 10 కుటుంబాలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగింది.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

### దుర్గాడ గ్రామ జనసైనికులు



**తూర్పు గోదావరి (జనస్వరం) :** గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ గ్రామంలో ప్రఖ్యాత గాంచిన శివాలయాన్ని జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడు జనసైనికులుతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శివాలయం నందలి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి అదే గ్రామంలో స్వయంగా వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కదారి నాయుడు మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ పదవి లేకుండానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఒక అవకాశం ఇస్తే ఇంకెన్నో మంచి పనులు చేస్తారని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న మంచి పనులు పార్టీ సిద్ధాంతాలు మేనిఫెస్టో ప్రజలకు చేరువయ్యేలా ప్రతి జనసైనికుడు బాధ్యత తీసుకోని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు వైసీపీ ప్రభుత్వం మానుకోవాలి

### జనసేన ఎంపీటీసీ గొల్లపల్లి అనురాధ



**రాయవరం (జనస్వరం) :** రాయవరం మండలం చెల్లూరు ఎంపీటీసీ -1 గొల్లపల్లి అనురాధ స్వగృహం నందు గురువారం పత్రికా సమావేశం నిర్వహిం చారు. అనురాధ మాట్లాడుతూ ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంని అతి కిరాతకంగా హత్య చేసి దానిని కప్పి పుచ్చడానికి దుర్మార్గపు ఆలోచన తో వైసీపీ ప్రభుత్వం అమలాపురంలో కులాల మధ్య చిచ్చుపెట్టి అల్లర్లను సృష్టించారు. ఎక్కడైనా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ఫైర్ ఇంజన్ గంట సమయంలో వస్తుంది కానీ మంత్రి ఇల్లు దహనం అయితే పూర్తిగా కాలి బూడిద అయినా ఫైర్ ఇంజన్ అక్కడ కనిపించలేదు. దీన్నిబట్టి అర్థం అవుతుంది. కుల రాజకీయాలు రెచ్చగొట్టి పార్టీ ఈ వైసిపి ప్రభుత్వం అని అన్నారు. ఈ విధంగా ఉదయం నుండి అల్లర్లు జరుగుతాయని ఇంటిలిజెన్స్ సమాచారం ఉండి కూడా స్పెషల్ ఫోర్స్ ను అల్లర్లను అదుపు చేయడానికి ఎక్కడ కూడా ఫోర్స్ ను ఉపయోగించలేదు. కేవలం వైసీపీ ప్రభుత్వం జనసేన పార్టీ అల్లర్లను సృష్టిస్తుందని జనసేన పార్టీ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైసీపీ నాయకులు. జనసేన పార్టీ సిద్ధాంతాలను కులాలని కలిపే ఆలోచన విధానమని తెలిపారు.

## అంబేద్కరుని అడ్డం పెట్టుకొని అల్లర్లు సృష్టించారు

- అమలాపురంలో అలజడి సృష్టించింది వైసీపీ నాయకులు కార్యకర్తలే
- ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనపడుతుంది
- కోనసీమ ఘటనతో జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదు
- సజ్జల రామకృష్ణారెడ్డి కనుసన్నలలోనే అమలాపురంలో అల్లర్లు జరిగాయి



**విజయవాడ, (జనస్వరం) :** మహనీయుడు రాజ్యాంగ నిర్మాత ప్రతి ఒక్కరికి ఆదర్శమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుని వివాదాల్లోకి లాగి వారిని అవమానించిన వైసీపీ ప్రభుత్వ తీరుకు నిరసనగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో చిట్టినగర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే కావాలని కోనసీమలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అలజడులు సృష్టిస్తున్నారని, రాజకీయ లబ్ది పొందాలని ఈ మరకను ఇతర పార్టీలకు అంటీ స్తున్నారని, ప్రభుత్వ పెద్దల కనుసన్నలలోనే ఈ విధ్వంసం జరిగిందని, విధ్వంసంలో పాల్గొన్న అనేక మంది సజ్జల రామకృష్ణా రెడ్డితో కలిసి ఫోటోలు దిగారని ఆత్మహత్య ప్రయత్నం చేసిన సాయి అనే వ్యక్తి సజ్జల వారితో సన్నిహితంగా ఉండే ఫోటోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని, కాకినాడలో ఎమ్మెల్సీ అనంత బాబు చేసిన హత్య కేసును పక్కదారి పట్టించాలని, వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బస్సుయాత్రకు ఆదరణ పెంచుకోవాలనే ఇటువంటి కుట్రలకు పాల్పడ్డారని, సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనల తోనే సజ్జల రామకృష్ణారెడ్డి అమలాపురంలో ఈ పథకాన్ని అమలు చేసే అలజడి సృష్టించారని, ఉదయం నుంచి నిరసనకారులను నియంత్రించిన పోలీస్ శాఖ వారు మధ్యాహ్నం నుంచి ఎందుకు వదిలేశారో సమాధానం చెప్పాలని.,ఆందోళన కారులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిసికూడా పోలీస్ శాఖ ఎందుకు చూసీచూడనట్లుగా వ్యవహరించిందని, ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్రాంచ్ వైఫల్యం చెందాయ లేక ప్రభుత్వ పెద్దలు ఆదేశాలతోనే పోలీస్ శాఖ వారు ఆందోళన కారులను వదిలేశారా అనే అనుమానం కలుగుతుందని, ముందస్తు సమాచారం తోనే పినెల్లి విశ్వరూప్‌ని వారి కుటుంబ సభ్యులకు కాపాడిన పోలీసులు ఆందోళనకారులను నియంత్రించేందుకులో ఎందుకు వైఫల్యం చెందారు సమాధానం చెప్పాలని, అల్లర్లు సృష్టించి కావాలని జనసేనకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, అమలాపురంలో జరిగిన అల్లర్లకు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, అంబేద్కర్ పేరుని రాజకీయంగా వాడుకొని లబ్ధి పొందాలనే చేస్తున్న వైసీపీ కుట్రలను ప్రజాస్వామ్య వాదులందరూ తిప్పికొట్టాలని, ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో విధ్వంసం సృష్టించాలని వైసీపీ చేస్తున్న కుట్రలను రాష్ట్ర ప్రజలందరూ గ్రహించి ఈ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమీ గోవింద్, దోమ గుంట అశోక్, బత్తుల. వెంకటేష్, కొర్ర గంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, శిగినంశెట్టి రాము, తమ్మిన లీనా కరుణాకర్, నగర కమిటీ సభ్యులు, ఆకారపు విజయ్ కుమారి, మోబిన్, గన్ను శంకర్, జనసేన నాయకులు స్టాలిన్,బాదరాల శివ, రాళ్లపుడి గోవింద్, తమ్మిన రఘు, అడ్డ గిరి పుల్లారావు, బావి శెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల కుటుంబానికి అండగా పేడాడ రామ్మోహన్



**శ్రీకాకుళం (జనస్వరం) :** 23-05-2022 న శ్రీకాకుళంలో డాన్స్ ప్రోగ్రాం ముగించుకొని వైజాగ్ తిరిగి వస్తుండగా ఇద్దరు కళాకారులు ప్రమాదానికి గురయ్యారు. అందులో వేణు స్పాట్లో మృతి చెందాడు. కళాకారిణి తిలోత్తమ గాయలపాలవ్వగా జనసైనికులు లుక్స్ గణేష్, అర్జున్ ద్వారా విషయం తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు ఆమదాలవలస ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఘటన స్థలానికి వెళ్లి అక్కడ పోలీస్ వారితో మాట్లాడి గాయలపాలయ్యిన తిలోత్తమను పరామర్శించి వేణు పోస్టుమార్టం దగ్గర ఉండి జరిపించి వాళ్ళ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

## అన్నదానం కార్యక్రమం



**గుడివాడ (జనస్వరం) :** గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామ కృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపం అని అలాంటిది హనుమజ్జయంతి సందర్భంగా, నా బిడ్డ పుట్టిన రోజు సందర్భంగా భక్తులకు, పేదలకు యచకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గుడివాడ పట్టణంలో చాలా మంది పుట్టిన రోజులు పెళ్లి రోజులు చాలా ఆడంబరంగా చేసుకుంటారని అలా కాకుండా ఫంక్షన్ పేరుతో విలాసాలు కాకుండా పేదల ఆకలి తీరిస్తే ఎంతో బాగుంటుందని తెలియజేశారు. గుడివాడ పట్టణ ప్రజలు నిండు మనసుతో నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, జగదీష్, చరణ్, నాగ సాయి, మెకానిక్ మూర్తి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## అమలాపురం అల్లర్లు వైసీపీ సృష్టే

- డిమాండ్ ఉన్న ప్రతి చోటా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలి
- ప్రజాభీష్టం మేరకు జిల్లాల ఏర్పాటునీ నిరంతర ప్రక్రియగా స్వీకరించాలి
- పులివెందుల కేంద్రంగా భీమ్ రావ్ జిల్లా పెట్టాలి
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాండి
- సోషల్ మీడియా పోస్టులతో అధికార పార్టీ గుట్టు రట్టు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే జనసేనపై ఆరోపణలు
- జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ



**ఒంగోలు (జనస్వరం) :** ఎస్సీల పట్ల, మహనీయుల పట్ల ఈ ప్రభుత్వానికి నిజంగా ప్రేమ ఉంటే పులివెందుల కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు మీద భీమ్ రావ్ జిల్లా పేరు పెట్టాలని జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ డిమాండ్ చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటనతో ఈ ప్రభుత్వం ప్రజలకు పనికొచ్చే పనులు కాకుండా కేవలం ప్రచార ఆర్భాటాలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేస్తారని రాష్ట్రం మొత్తానికి అర్థం అయ్యిందన్నారు. పచ్చటి కోనసీమలో అన్నదమ్ముల్లా కలసి ఉంటున్న కులాల మధ్య చిచ్చుపెట్టిన పాపం వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. అరుణ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజలకు కొత్త భాష నేర్పడానికి కొత్తగా విద్యాశాఖ మంత్రిగా ఛార్జ్ తీసుకున్న బొత్స సత్యనారాయణ జిల్లాల పేర్లు మార్చడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మంత్రి ప్రకటన వెనుక ఉన్న ఉద్దేశాలు రాష్ట్ర ప్రజలందరికీ అర్థం అయ్యాయి. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గొప్ప నాయకుడు కాబట్టి కడప జిల్లాకు ఆయన పేరు పెట్టామని ఈ ప్రభుత్వంలో ఉన్న వారు చెబుతున్నారు. డాక్టర్ అయిన వైఎస్ఆర్‌కి ముఖ్యమంత్రి పీఠం ఎక్కే అవకాశం కల్పించిన రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఆయన పేరుని కోనసీమకు పెట్టడం సంతోషం. యావత్ భారతదేశానికి దిశానిర్దేశం చేసి, కశ్మీర్ భారత భూభాగంలో ఉండేలా చేసిన బాబాసా హెబ్ పేరును ఒక్క జిల్లాకు పరిమితం చేయడం సరి కాదు అన్నది మా ఉద్దేశం. ఆయన పేరుని కోనసీమకు పెడుతున్నారు కదా, పేరులో ఉన్న భీంరావును మరో జిల్లాకు పెట్టి మీకు ఎస్సీల మీద, వారి హక్కుల పోరాటం కోసం కృషి చేసిన మహనీయుల పట్ల మీకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. కడప జిల్లానే బీమ్ రావ్ జిల్లాగా మార్చా లని ఎస్సీ సంఘాలు కోరుకుంటున్నాయి. అది వీలుకాకపోతే కనీసం పులివెం దుల కేంద్రంగా ఇంకో జిల్లాను ప్రకటించి దాన్ని భీమ్ రావు జిల్లా చేయండి. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా కావాలని ఎప్పటి నుంచో ఆ ప్రాంత ప్రజలు పోరాడుతున్నారు. దాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించండి. పేర్లు మార్చే ప్రక్రియను నిరంతర ప్రక్రియగా తీసుకున్నట్టే జిల్లాల ఏర్పాటు ప్రక్రియను కూడా నిరంతర ప్రక్రియగా స్వీకరించి రాష్ట్ర ప్రజల పట్ల మీకున్న అభిమానాన్ని చాటుకోండి. వైసీపీ ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను మళ్లించే ందుకే వారి ఇళ్ల మీద వారు దాడులు చేయించుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ప్రకాశం జిల్లాకు చెందిన మా పార్టీ శ్రేణుల మీద కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. అలాంటిది ఈ స్థాయిలో ఉద్యమం జరుగుతున్న ప్పుడు పోలీసులు ఎందుకు అలెర్ట్ గా లేరు. ఈ వైఫల్యం ప్రభుత్వానిదే. దాడు లకు పురిగొల్పింది, వ్యూహ రచన చేసింది వైసీపీ ప్రభుత్వమేనన్న అనుమానం రాష్ట్ర ప్రజలందరికీ ఉంది. సామాజిక మాధ్యమాల్లో బాధ్యుల ఫోటోలు చూసిన తర్వాత అది నిజమేనని తేలిపోయింది. వైసీపీ బంఢారం బయటపడడంతో దాన్ని జనసేన మీద రుద్దేందుకు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ప్రెస్ మీట్లు పెట్టి తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ని పదే పదే చదివి వినిపిస్తూ ప్రజలకు బోర్ కొట్టిస్తున్నారు. మీరు ఏం చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు" అన్నారు.

# సీబీఐ దత్తపుత్రుడికి జనసేన సవాల్ !

### గోడపత్రిక విడుదల చేసిన జనసేన పార్టీ నాయకులు

**పార్వతీపురం, (జనస్వరం) :** సీబీఐ దత్తపుత్రుడుకి జనసేన సవాల్ అనే గోడ పత్రికను మంగళవారం జనసేన పార్టీ నాయకులు పార్వతీపురం జనసేన పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు టీమ్ పిడికిలి జిల్లా కోఆర్డినేటర్స్ మత్స.పుండరీకం చందక అనిల్, రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, పైలా శ్రీను, పైలా లక్ష్మి తదితరులు మాట్లాడుతూ తమ పార్టీ జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అప్పుల, బాధలు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న 300 మంది కౌలు రైతులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తుంటే అది చూసి ఓర్వ లేని రాష్ట్ర ముఖ్యమంత్రి సీబీఐ దత్తపుత్రుడు చనిపోయిన కౌలు రైతులను



చూపించు అంటూ తన అతితెలివిని ప్రదర్శించడం విడ్డూరమన్నారు. జనసేన రైతు భరోసా యాత్రలో తాము ప్రపంచానికి చెప్పేది ఏమంటే.. జనసేనాని తన సొంత డబ్బులిచ్చి ఆదుకున్న రైతుల్లో ఏ ఒక్కరైనా ఆత్మహత్య చేసుకోలేదని నిరూపించే దమ్ము ఒందా వైసీపీ ముఖ్యమంత్రికికానీ, వైసిపి నాయకులు కానీ ఉందని ప్రశ్నించారు. చేతనైతే రైతులను ఆదుకోవాలి.. అంతేకాని రైతులు కోసం కష్టపడుతున్న వారిని ఇబ్బంది పెట్టకూడదన్నారు. వైసీపీకి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ సందర్భంగా పట్టణ మెయిన్ రోడ్‌లో వారు గోడ పత్రికను ఆటోలకు, పలు ప్రాంతాల్లో అంటి ంచే కార్యక్రమం చేపట్టారు. టీమ్ పిడికిలిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కౌలు రైతుల కోసం తమ అధినేత పవన్ కళ్యాణ్ ఒక్కొక్క రికి లక్ష రూపాయలు ఇస్తూన్నారన్నారని పేర్కొ న్నారు. రైతు సంక్షేమం, రైతు ప్రభుత్వం అని గొప్ప లు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక, విద్యుత్ చార్జీలు పెంచుతూ, పొలంలో సాగును భగ్నం చేసేందుకే మీటర్లు కార్య క్రమం చేపట్టి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అనంతరం మన్యం జిల్లా పరిధి నాలుగు నియోజకవర్గలకు టీమ్ పిడికిలి ప్రోజెక్టు రెండు మెటీరియల్ ని అందించారు.

## ఉమ్మనీరుతో ఊపిరి పోసుకున్న బిడ్డలకు ఉప్పు నీరు తాగిస్తారా? : జనసేన నాయకులు యుగంధర్



**చిత్తూరు (జనస్వరం) :** పాల సముద్రం మండలం, వన దుర్గాపురం పంచాయతీలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెలమ రాజు ఇండ్లు గ్రామంలో నీటి ట్యాంక్‌ను శుభ్రం చేయకపోవడం వలన ఆరోగ్య పరమైన సమస్యలతో బాధపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మనీరు తో ఊపిరి పోసుకున్న బిడ్డలకు ఉప్పు నీరు తాగిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెలమరాజు ఇండ్లు ఊరి పేరును ఎగువ వనదుర్గపురంగా మార్చాలని అధికారులకు, పాలక పక్ష నేతలకు విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛా వాతావరణంలో బ్రతుకుతున్న ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, అశాంతి వాతావరణాన్ని కల్పించకుండా, ఇబ్బందులు లేని పరిస్థితులను ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. బహు సమస్యలతో సతమతమవుతున్న దుర్గాపురం ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. చెలమ రాజు ఇండ్ల వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ముళ్ళ పొదలతో కూడిన విద్యుత్ స్తంభాలను తొలగించి, భవిష్యత్తు పిల్లలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. చెలమరాజు ఇండ్ల నుండి పాల సముద్రం మండలకేంద్రం వరకు దాదాపు ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. గొల్ల ఇండ్ల నుండి రాజుల ఇండ్ల వరకు కల్వర్టు, రోడ్డువేయాలని, ప్రస్తుతం అది పతనావస్థలో ఉందని తెలిపారు. వన దుర్గాపురం ఆది ఆంధ్ర వాడలో నీటి ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో, నిత్యం నీరు వృధాగా పోతున్నదని తెలిపారు. రెవిన్యూ సమస్యలు పేరుకు పోయి ఉన్నదని, జిల్లా కలెక్టర్ ఉన్నత స్థాయి విచారణ కమిటీని నియమించి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేని పరిష్కారం చూప వలసిందిగాకోరారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ఉపాధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి శరవణ, కార్యదర్శి ఆకాష్, జనసైనికులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలలో పర్యటిస్తున్న గర్భాన సత్తిబాబు

**శ్రీకాకుళం (జనస్వరం) :** సీతంపేట మండలం శంభాం ఏజెన్సీ గ్రామంలో పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు పర్యటించారు. గ్రామ జనసైనికులతో మాట్లాడుతూ జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో భాగంగా ఆత్మహత్య చేసుకున్నటువంటి 3000 మంది కౌల రైతు కుటుంబాలకు, లక్ష రూపాయలు ప్రకటించారని తెలియజేశారు. రైతాంగానికి అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అలాగే ఏజెన్సీ ట్రైబల్స్ ఏరియా జనసేన పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జనసేన పార్టీ ప్రభుత్వం స్థాపించే వరకు జనసైనికుడు కృషి చేయాలని కోరారు.

## మెగా రక్తదాన శిబిరం

**రాజంపేట (జనస్వరం) :** రాజంపేట, అన్నమయ్య జిల్లాలో వివిధ ఆరోగ్య సమస్యలతో రక్తం అవసరమై సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజంపేట నగరంలో ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఫ్యూచర్ మైండ్ స్కూల్ ఆవరణలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో దీపా బ్లడ్ సెంటర్ వారి సహాయ సహకారాలతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తలసేమియా, క్యాన్సర్ లాంటి ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడే రోగులకు పేద వారికి ఉచితంగా రక్తాన్ని ఇచ్చే దీపా బ్లడ్ బ్యాంక్ రాయచోటి వారి సహాయ సహకారాలతో ఆహా రాజంపేటలో బంగ్లా ఎదురుగా ఫ్యూచర్ మైండ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు కార్యకర్తలు సామాన్య ప్రజలు యువత పాల్గొనడం చాలా సంతోషకరం జనసేన నాయకులు ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. రాజంపేట ఒక పార్లమెంట్ స్థానం అయినా ఇప్పటికీ వైద్యాన్ని విస్మరిస్తూ కడప తిరుపతి మధ్యలో యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. రాజంపేటలో ప్రభుత్వ



ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ట్రామా సెంటర్ దాదాపు ఏడు సంవత్సరాల నుండి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. అనస్థీషియా లాంటి అత్యవసర ఈ పరిస్థితుల్లో డాక్టర్ల కొరత, మౌలిక వసతుల సమస్య, బ్లడ్ బ్యాంక్‌ను కూడా పూర్తిగా అభివృద్ధి చేయలేకపోవడం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాజంపేట అభివృద్ధి కోసం అధికార పార్టీ నాయకులు కృషి చేయడం లేదని యుద్ధ ప్రాతిపదికన అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం చాలా ఉందని బాల సాయి కృష్ణ రాష్ట్ర ప్రభు త్వాన్ని వైద్య అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట జనసేన నాయకులు గోపి కృష్ణ, హరి కృష్ణ కోలాటం, మల్లికార్జున రాయల్, చలపతి, జిల్లా లీగల్ ప్రెసిడెంట్ కర్ణాకర్ రాజు వైస్ ప్రెసిడెంట్ కత్తి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

**కోడుమూరు (జనస్వరం) :** ఎన్నారై జనసేన నాయకుడు రాజా మైలవరపు ఆధ్వర్యంలో టీం పిడికిలి వారు రూపొందించిన రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పంపిణీ చేయటానికి పంపిన ప్రాజెక్టు 2 (వాల్ పోస్టర్లు) స్టిక్కర్లు కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో గూడూరు మండలం నగర పంచాయతీ జనసేన నాయకులు ఆవిష్కరించారు. జనసేన పార్టీ లక్ష్యం అన్నం పెట్టే రైతన్న రాజు కావాలని పంటలకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర కావాలని ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతు కుటుంబాలకు దురదృష్టవశాత్తు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు బాసటగా జనసేనపార్టీ నిలుస్తోంది. ఒక్కో రైతు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ నెల 8 ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండలం రచ్చబండ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 132 కౌలు రైతుల కుటుంబాలను ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆకెపోగు రాంబాబు, పసుల గజేంద్ర, ఎల్లప్ప, రాజు, మురళి, సుంకన్న జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇసుక ర్యాంప్ టోల్ ఆందోళన

**ఆచంట (జనస్వరం) :** పెనుగొండ మండలం సిద్ధాంతం కేదార్ ఘాట్ ఇసుక ర్యాంప్ టోల్ వద్ద జన సైనికులు ఆందోళన చేశారు. ఇసుక లారీలను అడ్డుకున్న జన సైనికులు. దేవస్థానం టోల్ గేట్ పేరుతో అక్రమ వసూళ్లుకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లారీల వద్ద నుండి టోల్ పేరుతో అధిక వసూళ్లకు పాల్పడుతూ.. బురదమయం, గుంతలతో ఉన్న రోడ్లులను పూడ్చడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారి గుండ స్మశానవాటికకు అంతిమయాత్రకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి ఆదాయం రాకుండా.. అధికారుల అండదండలతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఆవేదన చెందారు. దీనిపై అధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## కోనసీమ జిల్లా అమలాపురం ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం

### అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి

**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి పోయాయి. ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్‌లో భాగంగా కోనసీమ ఘటనకు తెరలేపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు కొత్త బట్టలు, కొత్త కోట్లు కుట్టించుకొని దావోస్‌కు వెళ్లి పెట్టుబడులు తెస్తామని ఎగేసుకొని వెళ్లి ఎన్ని పెట్టుబడులు తెచ్చారు? అక్కడ ఏం జరిగిందో ప్రజలందరికీ అర్థమైపోయింది కాబట్టి ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం, సామర్థ్యం లేక కోనసీమ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే తెరలేపిందని జయరాం తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తుంది మీరు. ప్రభుత్వ సలహాదారుగా ఉండి ప్రజల ధనాన్ని జీతంగా తీసుకు



ంటూ వైసీపీ పక్షాన మాట్లాడటాన్ని చిల్లర రాజకీయం అంటారు? గతంలో మీరు అధికారం కోసం కోడి కత్తి? బాబాయ్ గుండెపోటు? లాంటి అంశాలను వాడుకొని అధికారంలోకి రావడాన్ని ఏమంటారు? దీన్ని చిల్లర రాజకీయం అంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్ని, కుల మతాలగా విభజించి మళ్లీ అధికారం కోసం ప్రయత్నం చేస్తున్నది మీరు? వీటినే చిల్లర రాజకీయాలు అంటారు, వైఎస్ జగన్ వీరి తండ్రిలాగానే కుల మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం కోసం నాటకాలు ఆడుతున్నారని ప్రజలకు అర్థమైపోయింది? వీటినే చిల్లర రాజకీయాలు అంటారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి ఎవరు స్క్రిప్టు ఇచ్చేంత శక్తిసామర్థ్యాలు మేధస్సు ఏ ఇతర రాజకీయ పార్టీ నాయకులకు లేదు అని తెలియజేస్తున్నాం. జనసేన పార్టీ ఎవరికి బీ-టీం కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాం. మీ వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జనసేన గురించి ఈ విధంగా చౌకబారు మాటలు మాట్లాడడాన్ని చిల్లర రాజకీయం అంటారు సజ్జల రామకృష్ణారెడ్డి అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ చాలా బాధ్యతాయుతమైన రాజకీయం చేస్తున్నారు ప్రజలకు అర్థమైపోయిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కడపలో జనసేన వీరమహిళల ఆత్మీయ సమావేశం

**కడప (జనస్వరం) :** జనసేన పార్టీ వీర మహిళ విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు కుప్పాల జ్యోతి ఆధ్వర్యంలో కడప జిల్లా వీర మహిళ సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జనసేనపార్టీ వీరమహిళల ఆధ్వర్యంలో కడప జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని, ప్రాంతీయ కమిటీ సభ్యులు ఆకుల వనజ, హసీనా బేగం, జనసేన కడప నాయకులు ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యక్రమాల కమిటీ కార్యదర్శి సురేష్ బాబు, విశ్వనాథ్, వీర మహిళలు పాల్గొన్నారు.

## శృంగవరపు కోట మండలంలో జనసేనపార్టీలోకి చేరికలు

**శృంగవరపు కోట, (జనస్వరం) :** నియోజకవర్గం నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన శృంగవరపుకోట మండలం వైసీపీ మహిళా నాయకురాలు పిల్లా శిరీష, టీడీపీ నుండి శివరామరాజు పేట సర్పంచ్ యస్.కోట కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రెసిడెంట్ కొట్యాడ రామకోటి 10 పంచాయితీల అధికార పార్టీ ముఖ్య నాయకులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం ఇంచార్జి పాలవలస యశస్వి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# శెట్టిబలిజలను దూషించడం తగదు

**- జూపూడి ప్రభాకర్ మాటలు వెనక్కి తీసుకోవాలి**

**- తక్షణమే క్షమాపణలు చెప్పాలి**

**- మండపేట ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ డిమాండ్**



**మండపేట, (జనస్వరం) :** ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ రావు శెట్టిబలిజల జాతి పట్ల మాట్లాడిన భాష, వాడిన పదాలు చాలా అభ్యంత రకరంగా ఉన్నాయని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయ న మీడియాతో మాట్లాడుతూ శెట్టిబలిజలు నిత్యం గంజాయి, మద్యం మత్తులో ఉంటారని జూపూడి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు దారుణమని పేర్కొ న్నారు. జూపూడి ప్రభాకర్ శెట్టిబలిజల జాతి గురి ంచి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. తక్షణ మే క్షమాపణలు చెప్పి, మాటలు వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. పచ్చకామెర్లోడికి లోక మంతా పచ్చగా ఉన్నట్లు మీరు గతంలో వైసీపీ రొమ్ము గుద్ది టిడిపిలో జాయిన్ అవడం, మళ్లీ వైసీపీ అధికారంలోకి రాగానే టిడిపి రొమ్ము గుద్ద డం మీకు అలవాటని చెప్పారు. మరొకసారి శెట్టి బలిజలపై దుర్భాశలాడితే ఇకపై నీ భాషలోనే బదు లు ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**- అంబేద్కర్‌ని ఒక కులానికే పరిమితం చేయడం దారుణం**

అంబేద్కర్ అనే మహనీయుడు ఒక రాజ్యాంగ నిర్మా తగా దేశంలోని అన్ని వర్గాలకు ఆరాధ్యుడు దైవం, మీరు మాటి మాటికి మా నాయకుడు అని చెప్పి ఆయనను కొందరికి మాత్రమే పరిమితం చేస్తున్నా రని ఆయన మండిపడ్డారు. ఇకపోతే కోనసీమ జిల్లా ఇష్యూను తెలివిగా అంబేద్కర్ పేరుతో తప్పు దోవ పట్టిస్తున్నారుని చెప్పారు. రాజ్యాంగం కల్పిం చిన అంబేద్కర్ అప్పట్లో సమసమాజ స్థాపన కోసం కొన్ని సంవత్సరాలు మాత్రమే రిజర్వేషన్లు కల్పించా లని చెప్పారు. కానీ మీలాంటి రాజకీయ నాయకు లు లోపభూయిష్టమైన విధానాలతో, ఓటు బ్యాంక్ రాజకీయాలతో దాన్ని వందల సంవత్సరాలకు తీసు కువచ్చారన్నారు. అంతిమంగా చూస్తే దళిత వర్గా ల్లో కనీసం 30 శాతం కుటుంబాలు కూడా సమస మాజ స్థాపన స్థాయి వరకు రాలేదనేది కళ్ళకు పెట్టి న వాస్తవమని తెలిపారు. ఇలాంటి సున్నితమైన సమస్య వచ్చినప్పుడు ప్రెస్ మీట్ పెట్టి గొడవలు సృష్టించడం మీ పార్టీకి బాగా తెలుసని విమర్శించారు.


## దెందులూరులో జనంలోకి జనసేన




**దెందులూరు (జనస్వరం) :** దెందులూరు నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేష నేతృత్వంలో దెందులూరు నియోజకవర్గం, విజయగ్రామం నుండి జనంలోకి జనసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలం టేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభి వృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందు గా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమేనన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు.

## కోనసీమ సాధన సమితి నాయకులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఆదిలాబాద్, (జనస్వరం) :** భైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత బహుజన ప్రజా సంఘాల నాయకుల ఆధ్వ ర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కోనసీమ జిల్లాను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ కొన్ని రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఆందోళన ద్వారా విధ్వసం సృష్టించారు. బస్సులు తగల బెట్టడం,పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రజల్లో అశాంతి వాతావరణం సృష్టించడం సిగ్గు చేటన్నారు. రాజ్యాంగ ఫలా లు పొంది ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే వాళ్ళు నిజమైన దేశద్రోహులు. వీరిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి, కోన సీమకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు, దళిత బహుజన సంఘం నాయకులు చాకేటి లస్మన్న, ఈశ్వర్, విఠల్, ఆనంద్, బౌద్ధ సంఘం నాయకులు ఆమాడే జనార్ధన్ బుద్ధ శీల్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాకు పేరు పెట్టడం కాదు దేశానికి అంబేద్కర్ పేరు పెట్టేలా దళిత బహుజనుల ఐక్యత చాటుదాం



**నిర్మల్, (జనస్వరం) :** నిర్మల్ జిల్లా భైంసాలో దళిత బహుజన ఆధ్వర్యంలో కోనసీమ జిల్లాను అంబేద్కర్ జిల్లాగా మార్చి వెంటనే నామకరణం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేసి ర్యాలీగా బయలు దేరి ఆర్డీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎందరో ప్రముఖులు పేర్లతో జిల్లాలకు పేరు పెట్టారు. కానీ అంబేద్కర్ పేరు ప్రతిపాదన వచ్చే సరికి ఆంక్షలు విధించి అల్లర్లు సృష్టించి ప్రజల్లో ఆందోళన వాతావరణం చెలరేగేలా అంబేద్కర్‌ని అవమాన పరిచిన అంబేద్కర్ వ్యతిరేఖ శక్తులను వెంటనే అరెస్ట్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతటి మహనీయుడి పేరును పెట్టనివ్వ కుండ అడ్డుపడితే ఈ దేశం నుండి వాళ్ళని తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉం దని వారు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని. లేని యెడల ప్రతి గ్రామం, మండలం, జిల్లా రాష్ట్ర కేంద్రాల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు, దళిత బహుజన నాయకులు, భీమ్ డోంగ్రే, గౌతం పింగ్లే, గిరిధర్ జంగ్మే, సురేష్ శానే, చకేటి లస్మన్న, భీమ్ ఛంద్రే, మనోహర్, రాజు బిసి నాయకులు, సుంకెట పోషెట్టి, పులి ప్రతాప్, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రావడం కోసమే కోనసీమ నాటకం

**బైరపోగు సాంబశివుడు**



**మహబూబ్ నగర్ (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దళిత బహుజనులు జనసేన పార్టీ ద్వారా రాజ్యాధికారంలోకి వస్తారనే భయంతోనే జగన్మో హన్ రెడ్డి కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరును అడ్డుపెట్టుకొని జనసేన పార్టీని పవన్ కళ్యాణ్‌ని దెబ్బకొట్టాలని చూస్తున్నారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువ జన విభాగం అధ్యక్షులు బైర పోగు సాంబశివుడు అన్నారు. నిజానికి రాజకీయం గా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని ఎదుర్కోలేకనే ఇలాంటి ఘటన లకు జనసేన పాల్పడుతుందంటూ తప్పుడు ప్రచారం చేస్తుంది. నిజానికి ఈ ఘటనలకు తన కార్యకర్తలతో వైసీపీ పార్టీ పాల్పడుతుందన్నారు. దళితు లపైన చిత్తశుద్ధి ఉంటే దేశంలోనే ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన రాష్ట్రంగా ఎందుకు ఉందన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు దళి తుల మీద దాడులు చేస్తున్నారు. దీన్ని అడ్డుకోవడంలో ఏపీ ప్రభుత్వం విఫలం అయిందన్నారు.

## మజ్జిగ పంపిణీ



**ప్రత్తిపాడు, (జనస్వరం) :** ప్రత్తి పాడు నియోజకవర్గం, ఏలేశ్వ రం మండలం, యర్రవరం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలలో ప్రత్తిపాడు నియో జకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, జగ్గంపేట జనసేన పార్టీ ఇంఛార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర, గ్రామ జనసైని కులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా యర్రవరం గ్రామం జనసైనికులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉదయం, సాయంత్రం మజ్జిగ పం పిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క జనసైనికులకు యర్రవరం జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసీపీ అసమర్ధ పాలనకు నిదర్శనం అమలాపురం ఘటన

**కరప మండలం జనసేన నాయకులు**

**కాకినాడ (జనస్వరం) :** కరప మండలం జనసేన పార్టీ తరఫున కరప మండల సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. కొండ బాబు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంని అతి కిరా తకంగా హత్య చేసి దానిని కప్పి పుచ్చడానికి దుర్మార్గపు ఆలోచనతో వైసీపీ ప్రభుత్వం అమలాపురంలో కులాల మధ్య చిచ్చుపెట్టి అల్లర్లను సృష్టించారు. ఎక్కడైనా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ఫైర్ ఇంజన్ గంట సమయంలో వస్తుంది కానీ మంత్రి గారి ఇల్లు దహనం అయితే పూర్తిగా కాలి బూడిద అయినా ఫైర్ ఇంజన్ అక్కడ కనిపించలేదు. దీన్నిబట్టి అర్థం అవుతు ంది. కుల రాజకీయాలు రెచ్చగొట్టి పార్టీ ఈ వైసిపి ప్రభుత్వం అని. ఈ విధంగా ఉదయం నుండి అల్లర్లు జరుగుతాయని ఇంటిలిజెన్స్ సమాచారం ఉండి కూడా స్పెషల్ ఫోర్స్‌ను అల్లర్లను అదుపు చేయడానికి ఎక్కడ కూడా ఫోర్స్‌ను ఉపయో గించలేదు. కేవలం వైసీపీ ప్రభుత్వం జనసేన పార్టీ అల్లర్లను సృష్టిస్తుందని జనసేన పార్టీ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైసీపీ నాయకులు. జనసేన పార్టీ సిద్ధాంతాలను కులాలని కలిపే ఆలోచన విధానం ఉన్న పార్టీ జనసేన పార్టీ. బ్రిటిష్ వారిపై రెండు వందల సంవత్సరాల పోరాటం తర్వాత లభించిన స్వతంత్రాన్ని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడుకి అందేవి ధంగా స్వతంత్ర యోధుల కష్టాన్ని వృధా కానివ్వకుండా ప్రపంచంలో



అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును అమలాపురం జిల్లాకి పెట్టాలని మొట్టమొదట జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టి బత్తుల రాజబాబు జనసేన పార్టీ తరఫున ఒక మెమోరాండం ప్రభుత్వానికి అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగి రెడ్డి గం గాధర్, మండల ఉపాధ్యక్షులు సుందర సత్తిబాబు, సైనా వరపు భవాని శంకర్, కరప మండల అధ్యక్షులు పేకేటి దుర్గా ప్రసాద్, గురజనాపల్లి గ్రామ అధ్య క్షులు సింగిరెడ్డి సత్తిబాబు, యలవలపల్లి పల్లి శర్మ, నున్న గణేష్ నాయుడు, శాఖ శ్రీనివాస్, తాళ్లూరి కాంత రాజు రెడ్డి లావరాజు, మణికంఠ, మల్లేశ్వర రావు, శాఖ వంశి, ఎడ్ల శ్రీను పెంటపాటి సుబ్రహ్మణ్యం, ఎలుగుబంట్లు గంగా ధర్, శ్రీమన్నారాయణ తదితరులు హాజరయ్యారు.

## దివ్యాంగులకు 5 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**జనసేన నాయకులు గోగన ఆదిశేషు**




**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జన సేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ 2016 హక్కుల చట్టం ప్రకారం చట్టసభల్లో, స్థానిక పంచాయతీలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ మునిసిపాలిటీలలో దివ్యాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం జగన్‌ని జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆది శేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె రాజశేఖర్ రెడ్డి, దేవి రెడ్డి శ్రీనివా సరావు, షేక్ సుభాని, రే పూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ ఆదుకున్న రైతులు కౌలు రైతులు కాదని నిరూపిస్తారా?

**ఎమ్మిగనూరు ఇంఛార్జ్ రేఖగౌడ్**



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులను గుర్తించి ఒక్కో రైతు కుటుంబానికి 1 లక్ష రూపాయలు చేయూత అందిస్తున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం మాత్రం వారు రైతులే కాదని చెప్పడం హాస్యాస్పదంగా వుందని వారు కౌలు రైతులు కాదని నిరూపించే దమ్ము ఉందా అని జనసేన పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జి రేఖగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల పరిధిలోని అల్వాల గ్రామంలో టీమ్ పిడికిలి పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంత్ కిషోర్ రాసి ఇచ్చే స్క్రిప్ట్ లు చదివే మీరా విమర్శించేది మా అధినేతను అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు కౌలు రైతులకు వ్యత్యాసం తెలియకుండా మాట్లాడే ముందు పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఉంటాయా కౌలు రైతులకు ఉంటాయా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. కౌలు రైతులకు భరోసా ఇస్తు అండగా నిలబడుతున్న అధినేత మీద నిందలు వేయడం సరికాదన్నారు. సొంత నిధులు వెచ్చించి సహాయం చేస్తున్న జనసేన అధినేతకు అధికారంలో ఉన్న రైతులను పట్టించుకోని మీకు చాలా వ్యత్యాసం వుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎందరో కౌలు రైతులు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక చేతికి వచ్చిన పంటలు అకాల వర్షాలతో దెబ్బతిని చేసుకున్న అప్పులు తీర్చుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారని అధికారంలోకి వచ్చినా వెంటనే కౌలు రైతులను గుర్తించి ఆదుకుంటామని చెప్పిన మీకు వారి ఆకలి కేకలు వారి ఆత్మహత్యలు కనిపించలేదా అని ప్రశ్నించారు. పాదయాత్రలో మీరు చెప్పిన పదానికి అర్థం ఏమిటో ప్రజలకు తెలిసిందని మీరు చూడలేదు మీకు కనపడలేదు, వినపడలేదు కాబట్టే వారి బాధలు విన్న అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు మనోధైర్యాన్ని నింపుతూ వారికి అండగా నిలబడుతుంటే ఓర్వలేని రాజకీయలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, అల్వాల మునిస్వామి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామంజినేయులు, హనుమంతు, మాబాష, రవి కుమార్, అలిబాష, గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లక్ష్యం అన్నం పెట్టే రైతన్న రాజు కావాలి

**జనసేన నాయకులు సీజీ రాజశేఖర్**



**పత్తికొండ, (జనస్వరం) :** జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ నాయకుడు సీజీ రాజశేఖర్ మాట్లాడుతూ, సీబీఐ దత్తపుత్రుడుకి జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం నుంచి సవాల్. ఇంతవరకు మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు చెక్కుల పంపిణీ చేసిన వారిలో ఏ ఒక్కరైనా కౌలు రైతులు కాదని నిరూపించే దమ్ము ధైర్యం ఈ సిబిఐ దత్తపుత్రుడుకు ఉందా! అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకొని చనిపోయిన 3000 కౌలు రైతులుకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 3000 వేల కుటుంబాలకు 30 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని గొప్ప సంకల్పంతో టీమ్ పిడికిలి వారి సౌజన్యంతో గోడ పత్రికలు, ఆటో స్టిక్కర్లు పోస్టర్లు మాకు అందించిన టీం పిడికిలి రాజా మైలరపుకి పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున హృదయ పూర్వక నమస్కారములు తెలియజేస్తున్నాం. సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి మన రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు ఏడు లక్షల రూపాయలు ఎంతమందికి అందించారో శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం నుంచి డిమాండ్ చేశారు. అలాగే ఈ సిబిఐ దత్తపుత్రుడు కౌలు తీసుకొని అప్పులు చేసి అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు సహాయం చేయడు, అప్పులు బాధతో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయలు సహాయం చేస్తూ, వారి కుటుంబాలకు భరోసా ఇస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సహాయం పొందిన ప్రతి ఒక్కరూ దేవుడిగా పవన్ కళ్యాణ్‌ని భావిస్తుంటే, ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ సీబీఐ దత్తపుత్రుడు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా జగన్ రెడ్డికి ఎందుకు అర్థం కావడం లేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తూనే ఉన్నారు. అలాగే రోజురోజుకు జనసేన పార్టీపై ప్రజాదరణ పెరుగుతూ ఉంది. ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ప్రజల విజయాన్ని ఎవరు ఆపలేరు, అడ్డుకోలేరు , జనసేన పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నూరు భాష, ధర్మ తేజ, తిమ్మప్ప, అనిల్, ఇస్మాయిల్, ఎర్రిస్వామి, జానీ, రామ్మూర్తి, హరికృష్ణ, వెంకట్, శివ, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల పిల్లల చదువులకు పవన్ కళ్యాణ్ భరోసా



**మంత్రాలయం, (జనస్వరం) :** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి పిల్లల చదువులకు కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బరోసా ఇచ్చారని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బి. లక్ష్మన్న తెలిపారు. శుక్రవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్ నాలుగు మండలాల నాయకులతో కలిసి రాజా మైలవరపు ఆధ్వర్యంలో రూపొందించిన టీం పిడికిలి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదాయం ఉన్న సినిమా రంగాన్ని వదలి ప్రజా సంక్షేమం కోసం పార్టీ స్థాపించారని కౌలు రైతులను ప్రభుత్వం విస్మరించిన నేపథ్యంలో సొంత డబ్బుతో ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు అందించి ఆదుకుంటున్నారని కొనియాడారు. వైసిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మూడేళ్లలో 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని జిల్లాలో 373 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇటీవల పవన్ కళ్యాణ్ పర్యటించి మృతి చెందిన కౌలు రైతు కుటుంబాలను పరామర్శించారని రానున్న రోజుల్లో మరిన్ని కుటుంబాలను కలవమన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల నాయకులు ఏసేబు, బిబిసి చిన్న, టిపి రఘు, కౌతాళం మండల నాయకులు రామాంజనేయులు, బసవరాజు, ఆంజనేయులు, పెద్దకడబూరు మండల నాయకులు గణేష్, రాజు, కోసిగి మండల నాయకులు వీరారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ ప్రభుత్వం వైఫల్యం రావణకాష్టంగా మారింది

**మంగళగిరి ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు**




**మంగళగిరి, (జనస్వరం) :** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గ జన సేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీని వాసరావు మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే కోనసీమ ఈరోజున కేవలం ప్రభుత్వ వైఫల్యం వలన రావణకాష్టంగా మారిందన్నారు. అలాగే కోనసీమ జిల్లాకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడాన్ని జనసేన పార్టీ మొదటి నుండి కూడా స్వాగతిస్తుందని కేవలం అధికార పార్టీ జనసేన పార్టీ మీద కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ,ఎస్టీ బీసీలు లేరన్నట్టు పక్క రాష్ట్రాల నుండి బీసీ లను తీసుకువచ్చి రాజ్యసభకు పంపిస్తారా అని అడిగారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్ మాట్లా డుతూ అన్ని జిల్లాలకు ముందుగానే ప్రముఖుల పేర్లు పెట్టి కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడానికి ఇంత సమయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది దాని వెనకాల ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏంటి అని అడిగారు. అలాగే నిజం గా ప్రభుత్వానికి దళితుల మీద ప్రేమ ఉంటే రద్దు చేయబడిన 28 సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, ఈ మూడు సంవత్సరాలలో విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధుల మీద శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తద నంతరం జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం చేయాలనుకుంటుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇలాంటి కుటిల రాజకీయ క్రీడలు ఆపాలని కోరారు. అలాగే తాడే పల్లి మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితు లు, కాపులు, బీసీలు ఐక్యంగా ఉంటున్నారని అది చూసి ఓర్వలేని ప్రభుత్వం కులాల మధ్య ఐక్యతను చెడగొట్టాలని చూస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణాజిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోరారు.

# టీం పిడికిలి ప్రాజెక్టు 2 గోడ ప్రతులు ఆవిష్కరణ




**కలువాయి, (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకొని చనిపోయిన మూడు వేల మంది కౌలు రైతులుకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున మూడు వేల కుటుంబాలకు 30 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని గొప్ప సంకల్పంతో టీమ్ పిడి కిలి వారి సౌజన్యంతో గోడ పత్రికలు, ఆటో స్టిక్కర్లు కలువాయి మండలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోస్టర్లు మాకు అం దించిన టీం పిడికిలి సభ్యులు రాజా మైలరపుకి, మండల ఉపాధ్యక్షులు నరేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా సం యుక్త కార్యదర్శి ఆరవ రాజేష్, వెంకటగిరి మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ నాగ రాజు, జనసేన నాయకులు కోన.రవి శంకర్, రాపూర్ మండల అధ్యక్షుడు పెంచలయ్య, కలువాయి మండల అధ్యక్షులు మనోహర్, ఉపాధ్య క్షులు నరేష్, స్థానిక జనసేన నాయకులు రాము, వెంకటపతి, గణేష్, హరి, ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

# రైతులకు గిట్టుబాటు ధర కాదు - లాభసాటి ధర కావాలి

**జనసేన పార్టీ ప్రచార పోస్టర్లు విడుదల**

**బనగానపల్లె, (జనస్వరం) :** బనగానపల్లె పట్టణంలో జనసేన పార్టీ నాయకుడు భాస్కర్ ఆధ్వర్యంలో యాగంటి బసవేశ్వర రైతు సంఘం అధ్యక్షుడు మూలారెడ్డి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ప్రచార పోస్టర్లు విడుదల చేశారు. రైతు సంఘం అధ్యక్షుడు మూలారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ అండగా నిలబడటం చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమని రైతుల బాగు కోరే వ్యక్తులు ఎప్పటికైనా విజయం సాధిస్తారన్నారు. భాస్కర్ మాట్లాడుతూ టీం పిడికిలి సంస్థ ఎన్నారై జనసేన నాయకులు రాజా మైలవరపు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రచార పత్రికలు అన్ని నియోజకవర్గాలకు పంపడం జరిగిందని వాటిని విడుదల చేయడం జరిగిందని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలను తన సొంత కష్టార్జితంతో కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాడని ప్రభుత్వం చేయాల్సిన పని పవన్ కళ్యాణ్ చేస్తున్నాడన్నారు. సీఎం జగన్ బహిరంగ సభలో మాట్లాడుతూ సహాయం అందని కౌలు రైతు కుటుంబాలను చూపించాలనడం హాస్యాస్పదంగా ఉందని ఇప్పటికే అనంతపురం, పశ్చిమగోదావరి, కర్నూలు జిల్లాలో బహిరంగ సభ ద్వారా సహాయం చేసిన రైతులు కౌలు రైతులు కాదా అని ప్రభుత్వం మీ చేతుల్లోనే ఉంది కదా పవన్ కళ్యాణ్ సహాయం చేసిన కౌలు రైతు కుటుం బాలు కాదని



నిరూపించగలరా అని అన్నారు. జనసేన నాయకులు గుర్రప్ప, పృధ్వి, పెద్దయ్య, అజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కావాల్సింది దొరకదు లాభసాటి ధర అని రాజకీయ పార్టీలు ఎన్నాళ్లు రైతులకు గిట్టుబాటు ధర కావా లని మాట్లాడడం కూడా కరెక్ట్ కాదని రైతులు లాభసాటి వ్యవసాయం చేసిన ప్పుడే రైతు ముఖంలో సంతోషం కనబడుతుందని రాష్ట్రంలోని ఎన్నో ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ రైతులకు అండగా నిలబడతున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని రాష్ట్రంలోని యువతతో పాటు రైతులు బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం పవన్ కళ్యాణ్‌ని ఖచ్చితంగా 2024లో జనసేన పార్టీ అధి కారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార కమిటీ రాష్ట్ర సభ్యులు భాస్కర్ రావు జనసైనికులు రామకోటి, సుధాకర్, శీను, జనా ర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ జనసేన

**జనసేన నాయకులు రాహుల్ సాగర్**

ఎమ్మిగనూరు, (జనస్వరం) : ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలో జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్ లు రైతు భరోసా యాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది కౌలు రైతులు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేనాని పవన్ కళ్యాణ్ చేస్తున్నా రైతు భరోసా యాత్రని స్ఫూర్తిగా తీసుకొని సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి కౌలురైతులందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**రైల్వే కోడూరు, (జనస్వరం) :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబుల వారిపల్లి మండలంలో రాళ్ళచేరువుపల్లే నందు "జీవన జ్యోతి ఆనంద నిలయ అనాథ వృద్ద ఆశ్రమం"లో జనసేన దళిత నాయకులు నగిరిపాటి మహేష్ వృద్ధులకు ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి స్వయాన వారికి ప్రాధమిక వైద్య సహాయంను అందించారు. వారు మా పట్ల చూపిన అభిమానం, వారి కళ్ళల్లో అనందం మాకి చాలా భావోద్వేగానికి గురిచేసిందని, ఈ ఆశ్రమాన్ని స్థాపించడానికి అంగవైకల్యం అనేది పాణ్యం సుబ్రమణ్యం వ్యక్తిత్వం ముందు చిన్నబోయి, విధిని సైతం లెక్కచేయకుండా ఆదర్శవంతంగా ఆశ్రమాన్ని నడిపిస్తున్నారని తెలియజేశారు. ఇక్కడ వృద్దులు వారి మనవళ్ళు మనవరాళ్లును ఎత్తుకొని ఆడించుకొనే వయసులో అనాథ జీవిగా జీవచ్ఛంగా కన్న పేగుకి దూరంగా జీవిస్తున్నారు. ఇలాంటి వారిని తమ స్వంత తల్లిదండ్రులుగా ఆశ్రయం కల్పించి అండగా ఉన్న పాణ్యం సుబ్రమణ్యంకి మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సోదరులు సహాయంగా నిలిచారు. ఈ వృద్ధాశ్రమంను వెలుగులోకి తెచ్చిన మీడియా మిత్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జనసేనపార్టీ మండల కమిటీలు నియామకం



**గుంతకల్లు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని మండలాల కమిటీ నియామకం ఏవిధంగా పూర్తి చేయాలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ.వరుణ్ సూచనల మేరకు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన కమిటీల ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యక్రమాలు చేస్తూ ఉన్న కార్యకర్తలను గుర్తించి వారికి మండల కమిటీలలో స్థానం కల్పించారు. అలాగే కౌలు రైతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనంజయ, చంద్రశేఖర్, వాసగిరి మణికంఠ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, జీవన్ కుమార్, అలాగే గుత్తి మండల అధ్యక్షులు వెంకటేశులు, గుంతకల్ మండల అధ్యక్షులు పురుషోత్తం, పామిడి మండల అధ్యక్షులు ధనుంజయ, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**మడకశిర, (జనస్వరం) :** మడకశిర మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుళ్ళసముద్రం పంచాయతీ జనసైనికులు నాయకులతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పంచాయతీలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు చేరువయ్యేలా మన కార్యాచరణ ఇలా ఉండాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో టీఏ శివాజీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు శ్రీహరి, సుధాకర్ కార్యదర్శులు నాగభూషణ, ఈరగౌడ, జనసైనికులు హేమంత్, రాకేష్ పాల్గొన్నారు.

# కోనసీమ అల్లర్లు ప్రభుత్వ సృష్టే

- ఉద్దేశపూర్వకంగానే జనసేన మీద నిందలు
- వైసీపీ విధ్వంస పాలనకు ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతమే ఉదాహరణ
- మంత్రులు నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు
- మీడియా సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు



**విజయవాడ, (జనస్వరం) :** కోనసీమలో కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ది పొందాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు స్పష్టం చేశారు. జరిగిన ఘటన మీద విచారణ జరపకుండా ఉద్దేశపూర్వకంగానే హెూంమంత్రి జనసేన మీద నిందలు మోపుతున్నారని ఆరోపించారు. వైసీపీ మూడేళ్ల పాలనలో ఆ పార్టీకి ఎస్సీ, ఎస్టీల మీద ఉన్న ప్రేమ ఏ పాటిదో అర్థం అయ్యిందన్నారు. ఎమ్మె ల్సీ అనంతబాబు ఉదంతమే వైసీపీ పాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు వైసీ పీ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందన్నారు. శుక్రవా రం విజయవాడలోని తన కార్యాలయంలో మీడియా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ వైసీపీ మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల నుం చి వచ్చే వ్యతిరేకతను తప్పించుకునేందుకు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి తన సలహాదారులతో కలసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జిల్లాల విభ జన, పేర్లు పెట్టే అంశం కూడా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు తెరమీదకు వచ్చి నవే. కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు కూడా బలమైన రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టాలన్న ఉద్దేశంతో తెరమీదకు తెచ్చారు. కాపు సామాజికవర్గం నుంచి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకున్నప్పుడు అంతా సంయమనం పాటించారు. ఇప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు వ్యవహారంతో ఎస్సీల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకు కోనసీమ జిల్లా పేరు మార్పు అంశాన్ని తెరమీదకు తెచ్చారు. కులాల మధ్య చిచ్చుపెట్టారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుడ్ని మీ కుటిల రాజకీయాల్లో పావుగా మారుస్తారా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉం టే కడప జిల్లాకు ఆయన పేరు పెట్టండి. పులివెం దుల కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి భీమ్ రావ్ జిల్లాగా నామకరణం చేయండి. కోనసీమ ఘటన కు జనసేన పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. మొదటి నుంచి కులాల ఐక్యత కోరుకునే వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్. జన సేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటి అదే అంశాన్ని చెబుతోంది. మంత్రులు తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్ నే ఫాలో అవుతున్నారు.

కోనసీమ ప్రాంతం లో జనసేన బలపడడాన్ని చూసి తట్టుకోలేకే అల్లర్ల ను మా పార్టీ మీదకు రుద్దాలని చూస్తున్నారు. మీ అరాచకాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయి. మాజీ మంత్రి కొడాలి నానికి మంత్రి పద వి ఊడినా బుద్ధి రాలేదు. నోరు అదుపులో పెట్టుకో కుంటే అందుకు తగ్గ సమాధానం చెప్పేం దుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఎవరెన్ని కుట్రలు చేసినా 2024లో జనసేన పార్టీ అధికారంలోకి రాబోతోం దని, పవన్ కళ్యాణ్ సీఎం కాబోతున్నారన్నారు.

## ప్రజా వేదికను ఏర్పాటు చేయాలి

### జనసేన నాయకులు టీఏ శివాజీ



**మడకశిర, (జనస్వరం) :** మడకశిర నియోజకవర్గంలో జనసేనపార్టీ ఆధ్వర్యం లో ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్య వైఖరి అవలం బించడంపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామాల్లో వీధిలైట్లు విద్యుత్ సమస్య కొరత, తాగునీటి సమస్య, పేద ప్రజలు ఇల్లు లేని పరిస్థితిలో సొంతంగా ఇల్లు కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేక తీవ్ర సమస్యలు, విద్యార్థులకు. మారు మూల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు బస్సు సౌకర్యాల కొరత, మహిళలకు సామాన్య ప్రజలకు మద్యపానం నుంచి వచ్చే ఇబ్బందులు, రైతులకు పంట రుణాలసమస్యలు, నియోజకవర్గ అన్ని మండల పరిధిలో రోడ్ల సమస్యలు, గ్రామవీధుల్లో రోడ్డు సమస్యలు, ఉపాధి హామీ పనులకు బిల్లుల సమస్యలు, బ్యాంకు రెన్యువల్ రుణాలకు సంబంధించిన సమస్యలు, గ్రామ సచివాలయ సమస్యలు, తాసిల్దార్ కార్యాలయం సమస్యలు, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సమస్యలు, బ్యాంక్ సంబంధించిన సమస్యలు, సామాన్య ప్రజలకు పెట్రోల్ డీజిల్ ధరల సమస్యలు, సామాన్య ప్రజలు అన్ని ప్రభుత్వ సంస్థల్లో ఎదుర్కొంటున్న సమస్యలు గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలన నిరుద్యోగ సమస్య, మరియు బస్ స్టాప్ సమస్య లు, మరుగుదొడ్డి సమస్యలు, గ్రామాల్లో తీవ్రమైన డ్రైనేజీ సమస్యలు, మౌలిక సదుపాయాలు నిత్యవసర సరుకులు తీవ్రంగా రేట్లు పెరగడం వలన ప్రజలు ఇబ్బంది పడే సమస్యలు, వీటన్నిటికీ పరిష్కార మార్గాన్ని అవకాశం చేయాలని సమాజ అభివృద్ధికి దోహదం కావాలని దేశ పురోభివృద్ధికి కృషి చేయాలని, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో మీడియా సమక్షంలోప్రజా వేదిక ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున తహశీల్దార్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మడకశిర మండలం అధ్యక్షుడు టీఏ శివాజీ టీ. ప్రసాద్ ఉపాధ్యక్షుడు, నాగార్జున సంయుక్త కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పేరు మార్పుతో కోనసీమలో పెట్టిన చిచ్చు చాలు

### చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత



**చిత్తూరు, (జనస్వరం) :** జిల్లాల పేర్ల మార్పు నిరంతర ప్రక్రియ అని ఆరు నెలలు పోతే మరో జిల్లా పేరు మార్చొచ్చంటు మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యల్లో ఏదో మర్మం దాగుంది. జిల్లా పేరు మార్పు పేరుతో కోనసీమ లో పెట్టిన చిచ్చు చాలు. ఇకనైనా రాష్ట్రంలో కొత్త జిల్లా రణ హెూమాలు, మారణహెూమాలు ఆపాలని అనిత పేర్కొన్నారు. ప్రజల దృష్టి మరల్చే ఇటువంటి కుట్రలు ఆపేసి ఎన్నికలకు ముందు వైసీపీ అధ్యక్షుడు హెూదాలో జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన సిపిఎస్ రద్దుపై దృష్టి పెట్టాలి. సీఎం ఈ విషయం గురించి ఎవరితోనో మాట్లాడించడానికి బదులు తానే బహిరంగంగా సిపిఎస్ రద్దు చేయలేమని పొరపాటున హామీ ఇచ్చామని తప్పు అయిపోయిందని చెబితే ప్రజలు ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటారని అన్నారు. మంత్రి విశ్వరూప్ ఇంట్లోని వారందరిని బయటకు పంపించిన పోలీసులు అక్కడే తుపాకులు ఎందుకు వదిలేశారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కాలిపోయిన ఇల్లు మంత్రి సొంతిల్లు కాదని మంత్రి కొత్తగా కట్టుకున్న ఇల్లు పైన కాలిపోవడం తప్ప లోపల ఏమీ కాలేదని ఇవన్నీ పలు అనుమానాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతానికి చెందిన వైకాపా బీసీ సెల్ అధ్యక్షుడు మురళీకృష్ణనే కోనసీమ జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కావడం, అన్యం సాయి పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంట అని చెప్పడం వల్ల వేళ్ళనీ ఆ వైపు చూపుతున్నాయి. నెల్లూరు నుండి ఇ ఒక వాలంటీరు 50 మందిని కోనసీమకు ఒక్కరోజు ముందు తీసుకొచ్చి లాడ్జిలో ఉంచారు. డి.ఎస్.పి నీ రాళ్లతో గాయపరచిన వారిలో ఉన్నట్లు సమాచారం. ఈ విధంగా వైకాపా ప్రభుత్వం నీచమైన చర్యలకు పాల్పడి మళ్లీ ఈ సంఘటనకు కారణం జనసేన అని చెప్పడాని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. మీ పాలనలో రాష్ట్రంలో అనూహ్యమైన మార్పులు ప్రజలు చూస్తున్నారు. కేవలం వైకాపా రెండు వర్గాల మధ్య ఘర్షణ నలు పెట్టడానికే ఈ యొక్క దుశ్చర్యకు పాల్పడింది, తప్ప జనసేనకు ఎటువంటి సంబంధమూ లేదని తెలిపారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేనపార్టీ మండల కమిటీలు నియామకం

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని మండలాల కమిటీ నియామకం ఏ విధంగా పూర్తి చేయాలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ.వరుణ్ సూచనల మేరకు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 5 మండలాలలో జనసేన కమిటీలు ఏర్పాటు చేశారు. 5,6 సంవత్సరాలుగా జనసేన పార్టీలో ఉంటూ కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్న జనసేన కార్యకర్తలను గుర్తించి వారికి మండల కమిటీలలో స్థానం కల్పించారు. అలాగే కౌలు రైతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనం జయ, చంద్రశేఖర్, నరసయ్య, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, రాజేష్ మండల అధ్యక్షులు జై కృష్ణ, ఆంజనేయులు, నియోజకవర్గ ముఖ్య నాయ కులు, వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటి పన్ను కడుతూ ఉండగా చెత్త పన్ను ఎందుకు?

**-ఇంటికి అవసరమయ్యే ప్రతి పనికి పన్ను వేస్తున్నారు మరి ఎవరింట్లో వాళ్ళు నివసించేందుకు అద్దె మాదిరి ఇంటి పన్ను వేస్తున్నారా?**

**-ఇంటి పన్నుల డబ్బులను ఏం చేస్తున్నారో మునిసిపల్ కమిషనర్ శ్వేతపత్రం విడుదల చేయాలి**

**-పవనన్న ప్రజాబాటలో డిమాండ్ చేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు (జనస్వరం) :** 12 రోజులుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 12వ రోజున మైపాడు రోడ్డు ప్రాంతంలోని రాజీవ్ గాంధీ కాలనీలో జరిగింది. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డికి పలువురు ప్రజలు తమ ఇంటి పన్ను డిమాండ్ నోటీసులను చూపించారు. గుడిసెలకు, రేకుల ఇళ్ళకు, చిన్న ఇళ్ళకు కూడా 30వేల రూపాయల నుండి 70వేల రూపాయల వరకు ఇంటి పన్ను ఉండడం చూసి కేతంరెడ్డి ఆశ్చర్యపోయారు. అంటే ప్రతి సంవత్సరం కొన్ని వేల రూపాయలను ఇంటి పన్నుగా వేస్తున్నారని గుర్తించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ అసలు ఇంటి పన్ను అంటే మన ఇంటికి అయ్యే అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మునిసిపల్ వ్యవస్థ ద్వారా తీసుకునే పన్ను అని, ఈ పన్ను ద్వారా ప్రతి ఇంటికి కుళాయి, డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని, ఇంటి పరిసరాల్లో చెత్త కుండీల నిర్వహణ చేయాలని, ఇంటి పన్నులు కట్టే ఇళ్ళు ఉండే ప్రాంతాల్లో రోడ్ల నిర్వహణ, కాలువల నిర్వహణ చేయాలని తెలిపారు. కానీ నేడు ఈ వైసీపీ ప్రభుత్వం మన ఇంటి చెత్తకి పన్ను, కుళాయికి పన్ను, ఇంట్లో టాయిలెట్లకు పన్ను, డ్రైనేజీకి పన్ను, మన పరిసరాల్లో రోడ్లు, కాలువల కోసం పన్ను, ఇలా ప్రతిదీ వేరు చేసేసి పన్నులు వసూలు చేస్తూ ప్రజల్ని పిప్పి పిండి చేస్తున్నారని విమర్శించారు. ఇలా ప్రతి దానికి పన్ను వసూలు చేస్తూ మరలా ఇంటి పన్ను అనడం విడ్డూరంగా ఉందని, ఎవరి ఇళ్ళల్లో వాళ్ళు నివసించేందుకు అద్దె మాదిరి ఇంటి పన్నులు తయారయ్యాయని, ఆ ఇంటి పన్నులు కూడా వేల రూపాయల్లో వసూలు చేయడం దారుణమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇంటి పన్ను వసూలు చేసే ఇళ్ళ నుండి చెత్త పన్ను వంటి ఇతర పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని, అసలు నెల్లూరు కార్పొరేషన్ లో వసూలు అవుతున్న ఇంటి పన్నులను ఏమి చేస్తున్నారని, దీనిపై నెల్లూరు మునిసిపల్ కమిషనర్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ సన్యాసం ఎప్పుడు..???

**స్పీకర్ కి దిమ్మ తిరిగి కౌంటర్ ఇచ్చిన పేడాడ రామ్మోహన్**



**శ్రీకాకుళం (జనస్వరం) :** అమలాపురం తప్పిదం ప్రభుత్వానిది కాదా అని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలు ప్రకటించిన నాడే కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టలేదు ఎందుకో ప్రభుత్వమే చెప్పాలని అన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు. అమలాపురంలో విధ్వంసం సృష్టించింది వైసీపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ కు బాధ్యత ఉంది కాబట్టే ప్రజలు సంయమనం పాటించాలని ప్రకటన చేశారని గుర్తు చేశారు. ప్రతి జిల్లాను రెండు జిల్లాలుగా చేసిన ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలోని పలాస ను ఎందుకు జిల్లాగా చేయకూడదో చెప్పాలని నిలదీశారు. అంబేద్కర్ పలాస జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పీకర్ తమ్మినేని సీతారాం ఎన్నికలలో గెలిచిన రెండు సంవత్సరాలలోపు చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తానని హామీ ఇచ్చారని లేని పక్షంలో రాజకీయ సన్యాసం చేస్తానన్నారని పదవికి పార్టీకి ఎప్పుడు రాజీనామా చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. సరుబుజ్జిలి జడ్పిటిసి అభ్యర్థి పైడి మురళి మోహన్, ఫణి కుమార్ , విజయ్ కుమార్, రాజశేఖర్, కోటి, అశోక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 11 రోజు పవనన్న ప్రజాబాట



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట పదకొండో రోజున మైపాడు రోడ్డు ప్రాంతంలోని రాజీవ్ గాంధీ కాలనీలో విజయ వంతంగా జరిగింది. కేతంరెడ్డి ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తిరిగి అందరి సమస్యలను సావధానంగా విని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డికి పలువురు ప్రజలు ఇటీవల నెల్లూరు వరదల్లో తమకు ఏర్పడిన పరిస్థితులను వివరించారు. సోమశిల నిర్వహణా లోపం వల్ల పెన్నా నదికి ఎప్పుడూ లేనంత వరద వస్తున్నా తమ ప్రాంతానికి అధికారులు సరైన హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. తమ ఇళ్ళు నీట మునిగి తామంతా ఇళ్ళల్లో బిక్కుబిక్కుమంటూ ఉన్నా కూడా ఆ సమయంలో ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందలేదన్నారు. వరదల్లో నీట మునిగిన ఇంటికి రెండు వేల రూపాయలు అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా కూడా ఆ సాయం ఇప్పటివరకు తమకు అందలేదని వాపోయారు. ప్రభుత్వం తరపున ఒక్క ఆహార పొట్లం కూడా ఎవరూ అందివ్వలేదని, స్వచ్ఛంద సంస్థలతో కలిసి జనసేన పార్టీ కార్యకర్తలు తమకు ఆ సమయంలో ఆహారం అందించారని గుర్తు చేశారు. ఈ సమస్యతో పాటు అనేక సమస్యలు విన్న కేతంరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందాలంటే అది ఒక్క పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని, పవనన్నకు ఈ సారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ ప్రాంతంలోకి వరద నీరు చేరకుండా శాశ్వత ఏర్పాట్లు చేస్తామని ప్రజలకు కేతంరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు



**తుని (జనస్వరం) :** తుని టౌన్ కంకిపాటివారి గరువులో వాడపల్లి రాము, కంకిపాటి లోవరాజు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరంలో ఆపరేషన్ అవసరం అయిన వారికి ఆపరేషన్ చేయించడం జరిగింది. వారు చేసిన కృషికి గాను డాక్టర్ ప్రతులు అందించారు. వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవాస్ఫూర్తితో కార్యక్ర మాలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. తుని టౌన్ జనసేన నాయకులు జనసేన శివ, ఇళ్ల శివనారాయణ మూర్తి, వాడపల్లి రాము, ఆనంద్, పొన్నాడ రాజు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేన నాయకులు




**విజయనగరం, (జనస్వరం) :** రాష్ట్రంలో దళితులు, మహిళలపై నిరవధికంగా జరుగుతున్న హత్యలు, అఘాయిత్యాలను నిరసిస్తూ దళిత హక్కుల పోరాట సమితి విజయనగరం జిల్లా వారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్య వేదిక అధ్యక్షులు, ప్రజాగాయకుడు ఆదాడ మోహనరావు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), యువనాయకుడు లోపింటి కళ్యాణ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై, హత్యలపై పూర్తి బాధ్యత ఈ ప్రభుత్వానిదే. నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే హెూంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని పసికం దులను, మహిళలపై కొందరు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారని, ఇటువ ంటి ఉన్మాదులకు సరియైన రీతిలో కఠినమైన శిక్షలు అమలుచేసే చట్టాలు ప్రభుత్వం తీసుకురావాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల

**సీతంపేట (జనస్వరం) :** అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా టీమ్ పిడికిలి రూపొందించిన గోడ పత్రికలు, స్టిక్కర్లు సీతంపేట మండలం కురసంగి గ్రామంలో జనసేన నాయకులు మండంగి విశ్వనాథం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కౌలు రైతు కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేల మంది కౌలు రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. వారికి ఆదుకునే నేపథ్యంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మృతుడి కుటుంబాలకు పరామర్శించి లక్ష రూపాయలు అందజేస్తున్నారు. పాలకొండ నియోజకవర్గం కౌలు రైతులు పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయిందని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ప్రసాదరావు, ఎన్ తిరుపతిరావు, రవి పాల్గొన్నారు.



## జనసైనికుల ఆత్మీయ సమావేశం



**కళ్యాణదుర్గం (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని మండలాల కమిటీ నియామకం జోరుగా సాగుతోంది. ఏవిధంగా పూర్తి చేయాలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ. వరుణ్ సూచనల మేరకు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 5 మండలాలలో జనసేన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 5,6 సంవత్సరాలుగా జనసేన పార్టీలో ఉంటూ కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్న జనసేన కార్యకర్తలను గుర్తించి వారికి మండల కమిటీలలో స్థానం కల్పించడం జరిగింది. అలాగే కౌలు రైతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనంజయ, చంద్రశేఖర్, నరసయ్య, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, రాజేష్ మండల అధ్యక్షులు జై కృష్ణ, ఆంజనేయులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు వీరమహిళలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బొబ్బేపల్లి సురేష్ నాయుడుపై అక్రమ కేసు

**అండగా నిలిచిన జనసేన లీగల్ టీమ్**



**సర్వేపల్లి (జనస్వరం) :** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడుపై అక్రమ కేసు ఈనెల 9వ తేదీన నాన్ బెయిలబుల్ కేసు పెట్టడం జరిగింది. ఈ కేసు విషయమై నెల్లూరు జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ దృష్టికి వెళ్లడం జరిగింది. ఈ కేసు నాన్ బెయిలబుల్ కేసు అయినప్పటికీ ఒక చాలెంజ్‌గా తీసుకొని చాకచక్యంగా తమదైన శైలిలో అనర్గళంగా తమ వాదనను వినిపించారు. యాంటి సిపేటరీ బెయిల్ వచ్చేందుకు ఎంతో కృషి చేశారు. అదేవిధంగా యాంటిసి పేటరీ బెయిల్ తీసుకొని పోలీస్ స్టేషన్ లో సబ్మిట్ చేయడం జరిగింది. సర్వే పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి నెల్లూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ కు, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు ప్రతాప్ కు ధన్యవాదాలు తెలిపారు.